




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 119 వెల : 4 సోమవారం 14 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## వనజీవి రామయ్యకు కన్నీటి వీడ్కోలు..



### - ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు

**ఖమ్మం రూరల్:** పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంజిల్లా కలెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య అంతిమ యాత్రకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. చివరిసారిగా వనజీవి భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి వీడ్కోలు పలికారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చేసి, రామయ్య పార్థివ దేహానికి నివాళు లర్పించారు. అనంతరం రామయ్య సతీమణి జానకమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు. వనజీవి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని, రామయ్య కోరికలు నెరవేర్చుతామని భరోసానిచ్చారు. అనంతరం.. రామయ్య పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో శ్మశాన వాటిక వరకు అధికారులు తరలించారు. కడసారి రామయ్యను చూసేందుకు ఖమ్మం జిల్లావాసులతో పాటు భద్రాద్రి వివరాలు 2లో

## 100 ఏళ్లు గుర్తుండేలా భూభారతి: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 13:** భూభారతి పోర్టల్‌ను సోమవారం జాతికి అంకితం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూభారతి అమలుపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ.. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి ఉండాలని అన్నారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు గుర్తుండిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని.. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని తెలిపారు. భూభారతి నిర్వహణ విశ్వసనీయత సంస్థకు అప్పగించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిసిఎల్ఏ ప్రధాన కమీషనర్ నవీన్ మిత్తల్, సిఎం ఓఎస్‌డి, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. భూభారతి పోర్టల్‌ను ముందుగా 3 మండలాల్లో పైలట్‌గా అమలు చేస్తామని అన్నారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం అవుతుందని పేర్కొన్నారు. మే మొదటివారంలో గ్రామపాలనాధికారుల నియామకం జరుగుతుందని తెలిపారు.



## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలి: కేటీఆర్



**మేడ్చల్ మల్కాజ్‌గిరి :** తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వలన ప్రజల జీవితాలు సంక్షోభంలో పడినట్టు పేర్కొన్నారు. "ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి" అని ప్రజలను వివరాలు 2లో



## 3 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ: నారా లోకేష్

**అమరావతి:** మంగళగిరి ప్రజల ప్రేమను ఎప్పటికి మరచిపోలేనని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంగళగిరి 'మన ఇల్లు- మన లోకేష్' తొలిదశ కార్యక్రమం చివరిరోజుకు చేరిందన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..3 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలపై పంపిణీ కార్యక్రమం నేటితో పూర్తయిందని చెప్పారు. మంగళగిరిలో ఏడాదిలో 3 వేల మందికి ఇళ్ల పట్టాలు, పేదలకు రూ. వెయ్యి కోట్ల విలువైన భూమి ఇచ్చామని తెలియజేశారు. మంగళగిరి.. అన్నిరంగాల్లో ముందుండేలా చూసే బాధ్యత నాది అని వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి నిర్మిస్తామని అన్నారు. వివరాలు 2లో

## రేషన్ బియ్యం వద్దని మోడీకి లేఖ రాసే దమ్ముందా...?

### - రేవంత్‌ను ప్రశ్నించిన బండి



**కరీంనగర్ :** రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "నేను అడుగుతున్నా మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొప్ప?"అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంత కాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. "మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా?"అంటూ ముఖ్యమంత్రి వివరాలు 2లో




## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**అమరావతి:** ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న ఆర్పీ సిసోడియాను చేనేత, జౌళి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయలక్ష్మికి రెవెన్యూశాఖ అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. ఐటీశాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేనికి ఏపీ హెచ్ఆర్‌డీఐ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించింది. రైతు బజార్ల సీఈవోగా కే మాధవీలత, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని నియమించింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డిని నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## దేశ సేవకు మొదటి అడుగు ఓటింగ్



**రాంచీ :** దేశ సేవ దిశగా మొదటి అడుగు ఓటింగ్ అని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఉద్ఘాటించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఉద్బోధించారు. జ్ఞానేశ్ కుమార్ రాంచీలో మీడియా సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, 'దేశ సేవ దిశగా మొదటి అడుగు ఓటింగ్. ఓటు వేయాడానికి ఎవరైనా ఓటర్ జాబితాలో ఓటర్‌గా తన పేరు నమోదు చేయించుకోవాలి. వివరాలు 2లో

## ఢిల్లీలో అంబేద్కర్ అంత్యక్రియలను అనుమతించని కాంగ్రెస్ సర్కార్: సిఎం యోగి

**న్యూఢిల్లీ:** రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటే కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం గౌరవం లేదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. మహాను భావుడు మరణిస్తే.. ఆయన అంత్యక్రియలను ఢిల్లీలో నిర్వహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించలేదని ఆయన ఆరోపించారు. అలాగే రాజ్యాంగ నిర్మాతకు ఘనమైన స్మారక మందిరాన్ని కూడా ఢిల్లీలో ఏర్పాటు చేయలేదని అన్నారు. లక్నోలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమ్మాన్ సమారోహ్ ఆధ్వర్యంలో జరిగన సమావేశంలో యూపీ సీఎం ఈ ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీ వారు మొదట డాక్టర్ అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించేందుకు కృషిచేశారు. బాబాసాహెబ్ మహా పరినిర్వాణం తర్వాత ఢిల్లీలో ఆయన అంత్యక్రియలను నిర్వహించడానికి అనుమతించలేదు. అలాగే ఆయన స్మారక చిహ్నం ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి ఇవ్వలేదని యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు.





## ఏపీలో బాణసంచా పరిశ్రమలో పేలుడు..

### - ఆరుగురు మృతి

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు చనిపోగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది. దీంతో పరిశ్రమలోని బాణసంచా పేలుడికి ఆరుగురు చనిపోగా, ఆరుగురు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు హుటాహుటినా ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా సామర్లకోట వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వనజీవి రామయ్యకు కన్నీటి వీడ్కోలు..

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి అనేకమంది సామాజికవేత్తలు తరలివచ్చారు. రామయ్య పాడెను కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మం రూరల్ తహశీల్దార్ ఈ రాంప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మోశారు. అనంతరం రెడ్డిపల్లి స్మశాన వాటికలో రామయ్య అంతక్రియలు నిర్వహించారు.

## 3 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ: నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంతనిధులతో 26 కార్యక్రమాలు చేపట్టామని, రాబోయే కాలంలో మంగళగిరి పూర్తిగా మారబోతోందని సూచించారు. దేశంలోనే నెం.1గా ఉండేలా మంగళగి రిని మారుస్తామని చెప్పారు. మంగళగిరి నరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వంద పడకల ఆస్ప త్రిని ఏడాదిలో పూర్తి చేస్తామని, ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పండి. "ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. జీహెచ్ఎంసీతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ను తిరస్కరించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డియే ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. "రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వాళ్ల విఫల పాలన ఫలితమే" అని అన్నారు.మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారన్నారు.**కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంది.**ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా – ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆత్మ, తెలంగాణ స్వభిమానం కాపాడాలంటే, భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది –అది బీఆర్ఎస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాల విజయవంతానికి కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం. ఒక పార్టీగా 25 సంవత్సరాల ప్రయాణం ఎలాంటి మైలురాయో ప్రతి కార్యకర్తకు అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండవ ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు స్వాగతం పలికారు. కాంగ్రెస్, బీజేపీలకు చెంది

## దేశ సేవకు మొదటి అడుగు ఓటింగ్

(మొదటి పేజీ తరువాయి)

18 సంవత్సరాలు నిండిన అర్హుడైన ఏ భారత పౌరునీ వదలివేయరాదు' అని స్పష్టం చేశారు. ఝార?ండ్లో మూడు రోజుల పర్యటన నిమిత్తం సిఇసి జ్ఞానేశ్ కుమార్ శుక్రవారం రాంచీ చేరుకున్నారు.'ఎప్పుడు ఎన్నికల జరిగినా ఓటర్లు తప్పనిసరిగా ఓటు వేయాలి' అని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ (ఇసి) ఎల్లప్పుడూ ఓటర్లకు దన్నుగా నిలిచిందని, ఇక ముందు కూడా అదే విధంగా నిలుస్తుందని కుమార్ తెలిపారు. కుమార్ అంతకుముందు రాంచీ శివార్లలోని దసమ్ వద్ద బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఒలు)తో చర్చలు జరిపారు. పోలింగ్ సమయంలో మారుమూల, సంక్లిష్ట ప్రాంతాల్లో తమ అనుభవాలను, తమ కృషిని బిఎల్ఒలు ఆయనకు తెలియజేశారు. ఇంటింటి సర్వేలు, బిఎల్ఓ యాప్, పోలింగ్ సమయం నిర్వహణ. ఎన్నికల సమయంలో సంబంధిత ఇతర విషయాల గురించి బిఎల్ఒల అనుభవాలను కూడా సిఇసి తెలుసుకున్నారు. కుమార్ శనివారం రామ్గఢ్లో ఎన్నికల అధికారులు, వాలంటీర్లతో ముఖాముఖి జరిపారు.పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు.

## ఏపీలో బాణసంచా పరిశ్రమలో పేలుడు.. ఆరుగురు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వాసులుగా గుర్తించారు. ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపుడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంటలను ఆర్పేందుకు గాను అగ్నిమాపక సిబ్బందిని మంత్రి అప్రమత్తం చేశారు. అనంతరం ఘటన జరిగిన ప్రాంతానికి మంత్రి బయలు దేరారు.

## రేషన్ బియ్యం వద్దని మోడీకి లేఖ రాసే దమ్ముందా : రేవంత్ ను ప్రశ్నించిన బండి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు."మేం అడుగుతున్న దేంది? రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటు న్నాం. ఇదేమైనా తప్పా?"అని ప్రశ్నించారు.బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లినగర్ లో పర్యటించారు. ఊరంతా తిరిగి కేంద్ర సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులతో సమావేశమై కేంద్ర పథకాల అమలు, గ్రామ సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలోని 84వ బూత్ లో స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పచ్చదనాన్ని కాపాడాలంటూ మొక్కలు నాటారు. అంతకుముందు కేంద్ర సంక్షేమ పథకాల లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుల గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక బీజేపీ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే.ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. 80 కోట్ల మంది పేదలకు ఉచిత బియ్యం ఇచ్చినం. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయటపడేసినం. 4 కోట్ల పేదలకు ఇండ్లను నిర్మించినం. మరో 3 కోట్ల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినం. 30 కోట్ల టాయిలెట్లు నిర్మించినం. 12 కోట్ల ఉజ్వల కనెక్షన్లు ఇచ్చినం.బాధాకరమైన విషయం ఏందంటే నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలకు 4 కోట్ల ఇండ్లను నిర్మించింది. మరో 3 కోట్ల ఇండ్లను నిర్మించేందుకు సిద్ధమైంది. కానీ తెలంగాణలో మాత్రం ఇక్కడి పాలకులు 11 ఏళ్లుగా పేదలకు ఇండ్లను ఇవ్వకుండా వాళ్లకు గూడు లేకుండా చేస్తున్నారు. గతంలో కేంద్రం ఇండ్లను మంజూరు చేసినా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలే. ఇప్పుడున్న ప్రభుత్వం ఏడాదిన్నరగా పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యకుండా పేదలకు గూడు లేకుండా చేస్తోంది.కేసీఆర్ పాలనలో కేంద్రం 2.4 లక్షల ఇండ్లను మంజూరు చేస్తే ఒక్క ఇల్లు కట్టలే. అవి పూర్తి చేస్తే మరో 5 లక్షల ఇండ్లను మంజూరు చేయిస్తామని మొత్తుకున్నా పట్టించుకోలే. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏడాదిన్నరగా ఒక్క ఇల్లు కూడా కట్టకుండా పేదలకు అన్యాయం చేస్తోంది.ఆరోగ్యశ్రీ కార్డుతో తెలంగాణలోని ఆసుపత్రుల్లో మాత్రమే ఉచితంగా చికిత్స చేసుకోవచ్చు. కానీ ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో ఆ చికిత్సలు కూడా చేయడానికి ప్రైవేట్ ఆసుపత్రులు ముందుకు రావడం లేదు కానీ మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కార్డులిచ్చింది. ఈ కార్డు చూపిస్తే దేశంలో ఏ ఆసుపత్రిలోనైనా రూ.5 లక్షల దాకా ఉచితంగా ట్రీట్ మెంట్ చేసుకోవచ్చు. కానీ ఈ పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు.పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ పాలనను మించిపోతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. 6 గ్యారంటీల ఊసే లేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. రైతులకు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ఇదేందని అడిగితే అప్పులైనయ్%ొ% ఎవరూ నమ్మడం లేదని బుకాయిస్తున్నడు. అప్పులైన సంగతి ఎన్నికలకు ముందు తెలియదా? తెలిసి కూడా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోంది. స్మశాన వాటికలు, రైతు భరోసా కేంద్రాలు, వీధి దీపాలు సహా చివరకు మొక్కలు నాటేందుకు అయ్యే పైసలన్నీ కూడా మోదీ ప్రభుత్వమే ఇస్తోంది. కాబట్టి దయచేసి మోదీని మరువొద్దు%ొ%అని బండి సంజయ్ అన్నారు.

# ఎంత స్పీడ్గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్గా ఓడింది.. హరీశ్రావు కీలక వ్యాఖ్యలు

**సిద్దిపేట :** రాష్ట్రంలో ఎంత స్పీడ్గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో.. అంతే స్పీడ్గా ఓడిపోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గజ్వేల్ పట్టణంలోని శోభా గార్డెన్లో బీఆర్ఎస్ నాయకులతో మాజీ మంత్రి హరీశ్రావు సమావేశమై బీఆర్ఎస్ రజతోత్సవ సభపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పెద్ద మీటింగ్లు పెట్టలేదు ఎలక్షన్లలో తప్ప. ఇప్పుడు పెట్టే ఈ మీటింగ్ ప్రతిష్టాత్మకమైనది. ప్రతి నియోజకవర్గం నుండి కార్యకర్తలు స్వచ్ఛందంగా వస్తామని అంటున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది హాజరు కావాలి అని హరీశ్ రావు పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి పాలనలో వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదు. ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారు. రేవంత్ పాలనపట్ల ప్రజలు విసిగిపోయారు. ఒక మండలంలో చూస్తే 5,100 మందికి రుణమాఫీ అయితే 7,300 మందికి రుణ మాఫీ కాలేదు. గజ్వేల్లో ప్రతి కులానికి ఏదో విధంగా బీఆర్ఎస్ పాలనలో న్యాయం చేశామని హరీశ్రావు గుర్తు చేశారు.లోకల్ బాడీ ఎన్నికలలో బీఆర్ఎస్కు లాభం అవుతుంది. నాయకులు సమావేశానికి కార్లలో కాకుండా కార్యకర్తలతో బస్సులో రావాలి. సభకు వచ్చిన కార్యకర్తలను ఇంటికి చేర్చే వరకు నాయకులు జాగ్రత్త తీసుకోవాలి. మహిళా నాయకులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. వచ్చిన ప్రతి కార్యకర్త సభకు హాజరుకావాల్సిందే. నాయకులు మండలాల వారీగా సమావేశం



ఏర్పాటు చేసుకోవాలి. నాయకులు పనిచేస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో మనమే గెలుస్తాం. గజ్వేల్ నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు గెలుస్తాం అని హరీశ్రావు ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పాలనలో ఇండ్లు, షాపులు కిరాయికి దొరికేవి కావు. ఇప్పుడు ఎక్కడ చూసినా టూ లెట్ బోర్డులు కనపడుతున్నాయి. దేవుడిపై ఒట్టు పెట్టి దేవుణ్ణే మోసం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి. అటు అసెంబ్లీలో ఇటు బయట ఎక్కడైనా అబద్ధాలు చెప్తాడు. యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్ అని రేవంత్ అన్నాడు. ఇచ్చిన హామీలు ఎగ్గొట్టుడు, అబద్ధాలు చెప్పుడు, చెట్లు నరకుడు ఇవి రేవంత్ రెడ్డి బ్రాండ్స్. చెట్లు పెట్టే వంతు కేసీఆర్ది అయితే చెట్లు నరకుడు రేవంత్ రెడ్డి వంతు. ఎకరాలకు ఎకరాలు చెట్లు నరికిస్తున్నాడు.రైతులు చెట్లు నరికితే కేసులు పెడతారు. మరి 400 ఎకరాలలో చెట్లు నరికితే రేవంత్ రెడ్డిపై కేసు పెట్టరా. 170 కోట్ల లంచం ఇచ్చి అప్పులు తెచ్చింది రేవంత్ రెడ్డి. 400 ఎకరాల భూమి కుదవ పెట్టి 10 వేల కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. అడిగితే కుదవ పెట్టలేదు అంటున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం అప్లికేషన్ పెట్టానని హరీశ్రావు తెలిపారు.రేవంత్ రెడ్డి వల్ల అధికారులు బలయ్యే పరిస్థితి వచ్చింది. జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ పార్టీ లేచే పరిస్థితి లేదు. గ్రామాలలో సన్న బియ్యం ఇస్తున్నారు అందులో 40 శాతం నూకలే. నూకలు లేకుండా గురుకులాలకు ఏ విధంగా కేసీఆర్ సన్న బియ్యం ఇచ్చారో అదే విధంగా ఇవ్వండి. వడ్లు కొనమని అడిగితే నూకలు బుక్కండి అన్నది బిజెపి ప్రభుత్వం. నూకలు ఉన్న బియ్యం ప్రజలకు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం. 14 వేల కోట్ల రూపాయల రైతు బంధు ఎగ్గొట్టి అసంపూర్తిగా రుణ మాఫీ చేసిండు. కేసీఆర్ ప్రభుత్వంలో కరోనా కాలంలో కూడా రైతు బంధు ఇచ్చాడు. కాంట్రాక్టర్ లకు బిల్లు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం. నేడు కాంట్రాక్టర్ లను ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. సెక్రటేరియట్ లో కాంట్రాక్టర్లు ధర్నా చేస్తున్నారు. కష్టపడ్డ కార్యకర్తలను గెలిపించుకుందాం అని హరీశ్రావు పేర్కొన్నారు.

## అంబేద్కర్ను రాజకీయంగా, మానసికంగా క్షోభకు గురిచేసింది కాంగ్రెస్సే : ఎంపీ ధర్మపురి



**నిజామాబాద్:** భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను రాజకీయంగా, మానసికం గా ఎంతో క్షోభ కు గురి చేసి లోకసభ ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్ ని పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీ ఓడించి.. అంబేద్కర్ చావు కి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఎంపీ ధర్మపు అరవింద్ సంచలన వ్యా ఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని రాజకీయం గా వాడుకోవడం తప్ప అంబేద్కర్ ను ఏ నాడు గౌరవించింది లేదని మండి పడ్డారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిజామా బాద్ నగరంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, నిజా మాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లుపసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలు అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి అంబే ద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి అంబేద్కర్ చేసి న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మ పురి అరవింద్ మాట్లాడు తూ భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయం తి సందర్భంగా ఒకరోజు ముందు బిజెపి పార్టీ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ విగ్రహా ల శుద్ధి కార్యక్రమా న్ని చేపడుతున్నట్లు తెలి పారు. అందులో భాగం గా నే నిజామాబాద్ నగరం లోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసినట్లు ఎంపీ తెలిపారు. అంబేద్కర్ ని మానసికంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో క్షోభ పెట్టిందని ఆరో పించారు. అంతేకాకుండా అంబేద్కర్ రెండుసార్లు ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ దగ్గరుండి పనిగట్టుకుని అంబేద్కర్ ని ఓడించిందన్నారు. అంతటి మహనీయుడిని కాంగ్రెస్ పార్టీ గుర్తించాలె కానీ ఇబ్బంది పెట్టిందన్నారు.అంబేద్కర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం సిగ్గుచేట అన్నారు.అసలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న అవార్డు ఎప్పు డు వచ్చిందండి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పు డు మాత్రమే భారతరత్న అవార్డు వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అసలు కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని అంబేద్కర్ పేరు వాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుతు న్నామని గొప్పలు చెప్పుకో వడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ పుట్టిన స్థలం, బాల్యం, లండన్ లో విద్యా బ్యాసం చేసిన స్థలం, ఆయన చనిపోయిన స్థలం, దీక్ష చేసిన ప్రాంతా లను పంచ తీర్థాలుగా ప్రధాని మోదీ రూపొందించి ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి హి నమైన రాజకీయాలకు వ్యతిరేకంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి నట్లు ఎంపీ తెలిపారు.**అంబేద్కర్ ను అడుగడుగున అవమా నించింది – కాంగ్రెస్ లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...** కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమ కు తాము భారతరత్నాలు ప్రకటించుకున్నారు.. తప్పి తే తన జీవితాన్నే ఈ దేశా నికి అంకితం చేసిన అంబే ద్కర్ కి భారతరత్న ఇవ్వ కపోగా అడుగడుగున అవమానించారని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ అన్నారు.

## సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మహిళలు దుర్మరణం




**అమరావతి :** సత్యసాయి జిల్లా పరిగి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. రొద్దం మండలం దొడగట్టకు చెందిన భక్తులు కొంత మంది కోటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి ఆటోలో తిరిగివస్తుండగా గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అలివేలమ్మ, ఆదిలక్ష్మమ్మ, శాకమ్మ అనే ముగ్గురు మృతి చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హిందూపురం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాద సమయంలో ఆటోలో 14 మంది ప్రయాణికులున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

## రెండురోజులు ఈ జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు..

• ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..

**హైదరాబాద్:**తెలంగాణలో మరో రెండురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. కోస్తాంధ్ర, యానాం, మధ్య ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని చెప్పింది. ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలకు పెరుగుతాయని పేర్కొంది.ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మరో వైపు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ ఉరు ములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమవారం కొత్తగూ

# గ్రామానికి రక్షగా.. రేపటి నుంచి బేతాళ స్వామి జాతర ప్రారంభం

**అల్లాదుర్గం, ఏప్రిల్ 13 :** ఏడుపాయల వనదుర్గామాత జాతర తర్వాత అంతటి ప్రాచుర్యాన్ని పొందిన జాతర బేతాళ స్వామి జాతర. అల్లాదుర్గంలో కొలువుదీరిన బేతాళ స్వామి దేవాలయం రాష్ట్రంలోనే రెండవ ఆలయంగా ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయాన్ని 4 వందల సంవత్సరాల క్రితం నిర్మించినట్లు ప్రాచుర్యంలో ఉంది.వందల ఏండ్ల క్రితం తీవ్రమైన వ్యాధులు ప్రబలి ప్రజలు మృతిచెందడంతో ప్రజలకు వ్యాధులు నయమై ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని భూత, ప్రేత, పిశాచ గణాలకు అధిపతిగా పిలువబడే బేతాళుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లుగా వాడుకలో ఉంది. గ్రామానికి బేతాళుడు రక్షగా ఉన్నాడని ప్రతియేటా జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.వారం రోజులపాటు జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతరకు జిల్లా నలుమూల నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు హాజరవుతారు. స్వామిని నమ్ముకున్న భక్తులకు వారు కోరిన కోరికలు నెరవేరుతాయని



ప్రగాఢ విశ్వాసం. అలా కోరికలు తీరిన వారు స్వామివారికి బోనాలు సమర్పించి తమ మొక్కులను చెల్లిస్తారు.వారం రోజులపాటు జాతర..ఈ జాతర ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. 14వ తేదీన పోలేరమ్మ దేవతకు బోనాలు, 15వ తేదీన పోచమ్మ దేవతకు బోనాలు, 18వ తేదీన దుర్గమ్మ దేవతకు బోనాలు, 17వ తేదీన బేతాళ స్వామికి బోనాలు, 18న బేతాళ స్వామికి ఎడ్ల బండ్ల ఊరేగింపు, 19న భాగవతం, 20న భజనలు, 21న సాంస్కృతిక కార్యక్రమాలు, 22న పాచి బండ్ల ఊరేగింపు నిర్వహించడం జరుగుతుంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా ఉండేందుకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లను చేశారు.

# సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మహిళలు దుర్మరణం

**అమరావతి :** సత్యసాయి జిల్లా పరిగి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. రొద్దం మండలం దొడగట్టకు చెందిన భక్తులు కొంత మంది కోటిపి చౌడేశ్వరి ఆలయానికి వెళ్లి ఆటోలో తిరిగివస్తుండగా గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అలివేలమ్మ, ఆదిలక్ష్మమ్మ, శాకమ్మ అనే ముగ్గురు మృతి చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను హిందూ పురం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాద సమయంలో ఆటోలో 14 మంది ప్రయాణికులున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు.




బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

# రెండురోజులు ఈ జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్** తెలంగాణలో మరో రెండురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. కోస్తాంధ్ర, యానాం, మధ్య ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతోందని చెప్పింది. ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటున సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని



పేర్కొంది.అలాగే, పలుచోట్ల ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలకు ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు పెరుగుతాయని పేర్కొంది.ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మరో వైపు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో వడగాలులు వీస్తాయని.. ములుగు, కొత్తగూడెం, ఖమ్మంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# ఉక్రెయిన్‌పై క్షిపణి దాడి చేసిన రష్యా.. 20 మందికి పైగా సాధారణ పౌరులు మృతి

**రష్యా :** మరోసారి రెచ్చిపోయింది. పండుగ వేళ సాధారణ ప్రజలే లక్ష్యంగా ఉక్రెయిన్‌పై క్షిపణులతో దాడి చేసింది. సుమీ నగరంపై జరిపిన ఈ దాడిలో 20 మందికి పైగా మృతిచెందారు.ఎ రష్యా మరోసారి రెచ్చిపోయింది. పండుగ వేళ సాధారణ ప్రజలే లక్ష్యంగా ఉక్రెయిన్‌పై క్షిపణులతో దాడి చేసింది. సుమీ నగరంపై జరిపిన ఈ దాడిలో 20 మందికి పైగా



మృతిచెందారు. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానికులంతా ఒక్కచోట చేరిన సమయంలో రెండు క్షిపణులతో రష్యా దాడి చేసింది. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానికులంతా ఒక్కచోట చేరిన సమయంలో రెండు క్షిపణులతో రష్యా దాడి చేసింది.సుమీ నగరంపై రష్యా చేసిన క్షిపణుల దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. సాధారణ పౌరులే లక్ష్యంగా ఈ దాడి జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో పౌరులు మరణించారని పేర్కొన్నారు. నివాస భవనాలు, విద్యాసంస్థలు, కార్లు వంటివి ధ్వంసమయ్యాయని చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని కోరారు. రష్యాపై ఒత్తిడి లేకుండా శాంతి స్థాపనచయడంఅసాధ్యమని అభిప్రాయపడ్డారు.

# ఎస్ఎల్‌బీసీలో కొనసాగుతున్న బండరాళ్ల తొలగింపు సహాయక చర్యలు ముమ్మరం

**అచ్చంపేట :** శ్రీశైలం ఎడమగట్టు సొరంగం ( ఎస్ఎల్‌బీసీ టన్నెల్) లో సహాయక చర్యలు 51వ రోజుకు చేరుకున్నాయి. ప్రమాద స్థలం సమీపంలోని పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ సహాయంతో విచ్ఛినం చేసి, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఇన్‌లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సి, సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో దినదినంగా పురోగతి సాధిస్తున్నట్లు వెల్లడించారు.సహాయక చర్యల్లో భాగంగా



కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు, వెంటిలేషన్ ( పొడిగింపు, మట్టి తవ్వకాలు, టీబీఎం భాగాలను కత్తిరించే పనులు, స్టీలును బయటకు తరలించే పనులు, ఊట నీటిని బయటకు పంపింగ్ చేసే పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.ప్రమాద ప్రదేశానికి చేరుకునే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా, సహాయక చర్యల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. టన్నెల్ లోపల సహాయక చర్యలు అత్యంత సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్తలు, నీటిపారుదల శాఖ నిపుణులు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఇంజినీర్లు,ఇతర సంబంధిత శాఖల నిపుణుల సూచనలు, సలహాలను అనుసరిస్తున్నామన్నారు.సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,హైడ్రాధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు కింద పడి వ్యక్తి మృతి.. ట్రాఫిక్ పోలీసులే కారణం?

**హైదరాబాద్** బాలానగర్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఆర్టీసీ బస్సు కింద పడి ఓ ద్విచక్రవాహనదారుడు మృతిచెందాడ ు.ఆదివారం మధ్యాహ్నం సమయంలో చలానా రాసేందుకు రన్నింగ్‌లో ఉన్న ద్విచక్రవాహనాన్ని ఆపేందుకు ట్రాఫిక్ పోలీసులు యత్నించారు. ఈ క్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ నిర్లక్ష్యంగా కారణంగా బైక్ అదుపుతప్పడంతో వాహన దారుడు కిందపడ్డాడు. అదే సమయంలో అటువైపుగా వచ్చిన ఆర్టీసీ బస్సు అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంగా కారణంగానే వ్యక్తి మృతిచెందాడని వాహనదారులు ఆందోళకు దిగారు. దీంతో ప్రమాదానికి కారణమైన ట్రాఫిక్ కానిస్టేబుల్ అక్కడి నుంచి పరార య్యాడు.ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తూ వాహనదా



రులు, బాధిత కుటుంబస భ్యులు రహదారిపైనే ఆందోళనకు దిగారు. దీంతో నర్సాపూర్ వెళ్లే రహదారిలో జీడిమెట్ల నుంచి బాలానగర్ వరకు వాహనాలు నిలిచి పోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వాగ్వాదానికి దిగిన వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు.

# వనజీవి రామయ్యకు కన్నీటి వీడ్కోలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు

**ఖమ్మం రూరల్:** పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంజిల్లా కలెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య అంతిమ యాత్రకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. చివరిసారిగా వనజీవి భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి వీడ్కోలు పలికారు.ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చేసి, రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం రామయ్య సతీమణి జానకమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు. వనజీవి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని, రామయ్య కోరికలు నెరవేర్చుతామని భరోసానిచ్చారు. అనంతరం.. రామయ్య పార్థివ దేహాన్ని ప్రత్యేక




వాహనంలో శ్మశాన వాటిక వరకు అధికారులు తరలించారు. ఈ సందర్భంగా కడసారి రామయ్యను చూసేందుకు ఖమ్మం జిల్లావాసులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి అనేకమంది సామాజికవేత్తలు



తరలివచ్చారు. రామయ్య పాడెను కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మం రూరల్ తహశీల్దార్ ఈ రాంప్రసాద్, మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మోశారు. అనంతరం రెడ్డిపల్లి స్మశాన వాటికలో రామయ్య అంతక్రియలు నిర్వహించారు.

# సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కిన సినీ రైటర్.. 40 వేలకు కుచ్చుటోపీ

**బంజారాహిల్స్, ఏప్రిల్ 13:** ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే డబ్బులు వస్తాయని నమ్మి ఓ సినీ రచయిత సైబర్ మోసానికి గురయ్యాడు. ఫేస్‌బుక్‌లో వచ్చిన వీడియో చూసి దాదాపు 40 వేల వరకు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ యూసుఫ్‌గూడ సమీపంలోని ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న శనివారపు జనార్దన్ రెడ్డి సినీ రచయితగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఫేస్‌బుక్ చూస్తున్న సమయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్న ఒక వీడియో అతడిని




ఆకర్షించింది. ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా మంచి లాభాలు వస్తాయంటూ జీపీటీ ఆడిపెక్స్ అనే యాప్ గురించి నిర్మలా సీతారామన్ చెబుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. అమెరికా డాలర్లు పెట్టుబడి పెడితే రెండు వారాల్లో లాభాలు వస్తాయని మరో లింక్‌లో చెప్పారు. ఓ సినీ రచయిత సైబర్ మోసానికి గురయ్యాడు. ఫేస్‌బుక్‌లో వచ్చిన వీడియో చూసి దాదాపు 40 వేల వరకు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అది నిజమేనని అనుకుని తన భార్య పేరుతో 430 డాలర్లు పెట్టుబడి పెట్టాడు. అయితే కొంతసేపు తర్వాత మరిన్ని డాలర్లు పెట్టుబడి పెట్టాలని రావడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా.. తాను చూసిన వీడియో ఫేక్ అని తేలింది. ఇదంతా సైబర్ మోసగాళ్ల పని అని గుర్తించిన బాధితుడు జనార్దన్ రెడ్డి సైబర్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రూ.39,694 మేర మోసం జరిగిందంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సోషల్ మీడియా ఇప్పుడు జీవితంలో భాగమైంది.

సోషల్ మీడియా ప్రచారంతోనే పాలన చేయగలమనే భావన నాయకులు, సెలెబ్రిటీల్లో పెరిగిపోతున్నది. సోషల్ మీడియాలో వాళ్లు చెప్పేవన్నీ గొప్పగానే అనిపిస్తాయి. కానీ, వాటి అమలు మాత్రం ప్రశ్నార్థకంగానే ఉంటుంది. ఇక ఏఐ రాకతో మరింత ఎఫెక్టివ్‌గా భావోద్వేగ పోస్టులు, ఆకర్షణీయమైన వీడియోలు కుమ్మరిస్తున్నారు.సోషల్ మీడియా ఒకప్పుడు స్నేహితులతో మాట్లాడే సాధనంగా ఉండేది. ఇప్పుడు ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టా, యూట్యూబ్ ఇలా సామాజిక మాధ్యమాల విప్లవం విస్తరించింది. టెలిగ్రామ్ గ్రూప్‌లు కూడా జోడయ్యాయి. రాజకీయ నాయకులు వీటిని వాడుతున్నారు. అధికారులు తమ పనులను ప్రచారం చేసుకుంటున్నారు.గడిపేస్తున్నారు. ఈ వేదిక ఇప్పుడు లైక్‌లు, షేర్ల కోసం పోటీపడే రణరంగంగా మారిపోయింది. దీంతో ఇంప్రెషన్ మేనేజ్‌మెంట్ మారిపోయింది. అధికారులు, రాజకీయ నాయకులు తమ పనులను గొప్పగా చూపించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రతిరోజూ చేసే సాధారణ కార్యక్రమాలను కూడా అసాధారణ ఘట్టాలుగా ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఒక సమావేశానికి హాజరైనా, షేక్ హ్యాండ్ ఇచ్చినా.. దాన్నో చారిత్రక క్షణంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. పబ్లిక్ సర్వీస్ కన్నా, సెల్ఫ్-ప్రొమోషన్ మిన్నఅన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రిసార్టులో డీజే సౌండ్ మోత.. కోళ్ల మృత్యువాతపై

## రైతుల ఫిర్యాదును పట్టించుకోని పోలీసులు..!

మొయినాబాద్, ఏప్రిల్13: వ్యవసాయానికి అనుబంధంగా రైతులు కోళ్ల ఫారంను ఏర్పాటు చేసుకున్నారు. కానీ కోళ్ల ఫారం పక్కనే ఉన్న రిసార్టు ఆ రైతుల పాలిట షాపంగా మారింది. రిసార్టులో రికార్డు డ్యాన్స్‌లు చేయడానికి పెట్టుకున్న డీజే శబ్దానికి కోళ్లు బెదురుతున్నాయి. శబ్దాన్ని తట్టుకోలేక కోళ్లు భయపడి ఒక్క చోటకు గుంపుగా చేరి ఒకదాని మీద ఒకటి పడి కోళ్లు మృత్యువాత పడుతున్నాయి.పోలీసులకు ఫిర్యాదు చేసినా రిసార్టు యాజమాని, నిర్వాహకులపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారని కోళ్ల ఫారం రైతులు ఆరోపిస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో తన సొంత పొలంలో వ్యవసాయానికి అనుబంధంగా రైతులు గడ్డం వెంకట్‌రెడ్డి , సురేందర్‌రెడ్డి కోళ్ల ఫారంను ఏర్పాటు చేసుకున్నారు.కోళ్ల ఫారం భూమిని ఆనుకుని ఉన్న బ్రీజ్ పామ్ వెంచర్‌లో ఒక రిసార్టు ఉంది. రిసార్టులో సెలవు దినాల్లో పార్టీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈవెంట్లు ఏర్పాటు చేసినప్పుడు ఇష్టానుసారంగా డీజే సౌండ్ ఎక్కువగా పెడుతున్నారు. డీజే శబ్దానికి కోళ్ల ఫారంలో ఉన్న కోళ్లు బెదురుతున్నాయి. శబ్దానికి భయపడుతున్న కోళ్లు ఒకే చోటకు గుమిగూడి ఒక దాని మీద ఒకడి పడి మృత్యువాత పడుతున్నాయి. 100 కోళ్లు మృత్యువాత..గత ఏడాది క్రితం రిసార్టులో ఇష్టానుసారంగా ఎక్కువ సౌండ్‌తో డీజే ఏర్పాటు చేయడం వలన 2 కిలోల బరువు



కలిగిన 100 కోళ్లు మృత్యువాత పడ్డాయి. దాదాపుగా రూ.20 వేల వరకు రైతులకు నష్టం వచ్చింది. అదే విధంగా రెండు నెలల క్రితం డీజే శబ్దానికి చిన్న కోడి పిల్లలు సుమారుగా 70 వరకు చనిపోగా రూ.3 వేల వరకు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదే 70 కోళ్లు పెరిగిన తరువాత వాటి విలువ సుమారుగా రూ.20 వేల వరకు ఉంటుందని రైతులు పేర్కొన్నారు.రెండు సార్లు కోళ్లు చనిపోయినప్పుడు రిసార్టును వేరేవాళ్లు నిర్వహించారు. కోళ్లు చనిపోయినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా రిసార్టు యాజమాని, నిర్వాహకులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రిసార్టు యాజమాని, నిర్వాహకుల తీరు ఏ మాత్రం మారడం లేదని కోళ్ల ఫారం రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రిసార్టు యాజమాని రిసార్టు నిర్వాహణ బాధ్యతలు సురేందర్‌రెడ్డి అనే వ్యక్తికి కొత్తగా లీజుకు ఇచ్చారు. గతంలో ఉన్న నిర్వాహకుని కంటే ఈ నిర్వాహకుడు ఇష్టానుసారంగా డీజే సౌండ్ పెట్టి ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో అనే రీతిలో డీజే సౌండ్ పెడుతున్నారని రైతులు వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిలు ఆరోఫించారు. గతంలో ఉన్న నిర్వాహకులు,యాజమానిపై చర్యలు తీసుకోకపోవడంతో కొత్తగా రిసార్టు నిర్వహిస్తున్న వ్యక్తి కూడా సెలవు రోజుల్లో పార్టీలు నిర్వహించి ఇష్టానుసారంగా డీజే సౌండ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.శుక్రవారం ,శనివారం రోజుల్లో రాత్రి సమయంలో డీజే సౌండ్ ఇష్టానుసారంగా ఏర్పాటు చేశారు. దీంతో కోళ్లు బెదిరి ఒక్క చోటకు గుమిగూడినాయి. డీజే శబ్దానికి కోళ్లు ఒక్క చోటకు చేరడంతో తీవ్ర ఆందోళనకు చెందిన కోళ్ల ఫారం రైతులు అదే రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీజే సౌండ్‌ను ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్న రిసార్టు నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలో పోలీసులు వెనుకాడుతున్నారని, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కోళ్ల ఫారం రైతులు వెంకట్‌రెడ్డి ,సురేందర్‌రెడ్డిలు ప్రశ్నిస్తున్నారు. స్థానిక పోలీసులు చర్యలు తీసుకోకుంటే పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# పాద రక్షల ఘటనపై టీటీడీ చర్యలు విధుల్లో

## నిర్లక్ష్యం వహించిన సిబ్బంది సస్పెన్షన్

తిరుమల : దివ్యక్షేత్రమైన తిరుమలలో వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా పాదరక్షలువేసుకుని దర్శనానికి వచ్చిన ఇద్దరు వ్యక్తుల ఘటనపై సిబ్బందిని టీటీడీ సస్పెన్షన్ చేసింది. విధులను సమర్థవంతంగా నిర్వర్తించడంలో విఫలమైన ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ చక్రపాణి, జూనియర్ అసిస్టెంట్ వాసును సస్పెండ్ చేసింది. టీటీడీదర్శనానికి వచ్చిన ఇద్దరు వ్యక్తుల ఘటనపై సిబ్బందిని టీటీడీ సస్పెన్షన్ చేసింది. ఈవో జె.శ్యామల రావు ఆదేశాల మేరకు ఫుట్‌పాత్ హాల్, డౌన్ స్కానింగ్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న టీటీడీ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులను సస్పెండ్ చేశారు. అలాగే తమ విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత ఎస్పీఎఫ్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్‌కు



ప్రతిపాదన పంపారు.సస్పెన్షన్ అయిన వారిలో ఐదుగురు భద్రత సిబ్బంది బాలకృష్ణ, వసుమతి, రాజేష్‌కుమార్, వెంకటేష్, బాబును విధుల నుంచి తొలగించింది. ఎస్పీఎఫ్ ఏఎస్సై రమణయ్య, సీటీలు నీలబాబు, డీఎస్‌కె ప్రసన్న, సత్యనారాయణ, పోలినాయుడు, ఎస్ శ్రీకాంత్‌నుసస్పెన్షన్‌కుప్రతిపాదనలు పంపింది.

# వైభవంగా కొనసాగుతున్న లక్ష్మీ

## వెంకటేశ్వర స్వామి జాతర





మాగనూరు కృష్ణ : మాగనూరు కృష్ణా ఉమ్మడి మండలాల్లోని పలు గ్రామాల్లో జాతర , రథోత్సవ కార్యక్రమాలు ఆదివారం వైభవంగా కొనసాగాయి. గుండెబల్లూరు స్వయంభు (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి) జాతర మహోత్సవ సందర్భంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లక్ష్మీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్కూరు గురురావ లింగంపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి జాతరలో వారు పాల్గొని ఆంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యేకు గ్రామస్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాగనూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి , మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి , మాజీ సర్పంచులు హనుమంత్, డాక్టర్ మణికంఠ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మల్‌రెడ్డి, మారెప్ప, శివ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రజనీకాంత్, నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, రాజప్ప గౌడ్, ఆనంద్ గౌడ్, నాగేందర్, ఆనంద్, హేమ సుందర్, ఆనంద్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వనున్న రిటైర్డ్

## ఐపీఎస్.. ప్రకటించిన ఏబీ వెంకటేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మెరుగైన సమాజం కోసం పాటుపడాలనేది తన ఉద్దేశమని.. పదవులపై ఎలాంటి ఆశ లేదని వ్యాఖ్యానించారు. మాజీ సీఎం జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను ప్రజల ముందుంచుతానని తెలిపారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక గ్రామానికి చెందిన 'కోడికత్తి' ఘటన నిందితుడు శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదివారం వెంకటేశ్వరరావు పరామర్శించారు. అనంతరం అమలాపురంలో విలేకరులతో మాట్లాడారు. రిటైర్మెంట్ సమయంలోనే కాళ్లు, చేతులు సక్రమంగా ఉన్నంత వరకు సమాజం కోసం పని చేస్తానని చెప్పానని.. ఈ మేరకు రాజకీయరంగ ప్రవేశం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాజీ సీఎం జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్‌తో తనకు ఎలాంటి కక్ష్యలు లేవని.. ఆయన చేయాల్సింది చేశారని.. తాను చేయాల్సిన పోరాటం చేశానన్నారు. వివాదాల అధ్యాయం



ముగిసిందని.. ఇదో కొత్త అధ్యాయమన్న ఆయన.. జగన్ అక్రమాలను వదిలిపెట్టేది లేదన్నారు.మాజీ సీఎం అరాచకాలను బయటకు తెస్తామని.. ఆయన అక్రమ ఆర్థిక సామ్రాజ్యం సండూర్ పవర్‌తో మొదలై ఇప్పుడు లక్షల కోట్లకు చేరిందన్నారు. ఆ కంపెనీలోకి ఖాతాలోకి విదేశాల నుంచి నగదు చేరిందని.. అదంతా ప్రజల డబ్బేనన్నారు. దోచుకున్న సొమ్మును చట్టపరంగా కక్కిస్తామన్నారు. జగన్ హయాంలో కోడికత్తి శ్రీనులాంటి బాధితులు వేలల్లో ఉన్నారని.. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లుగా టెర్రరిస్టులపై పెట్టే కేసులన్నీ శ్రీనుపై పెట్టారని ఆరోపించారు. ఆరేళ్లు బెయిల్ రాకుండా జీవితాన్ని అంధకారంలోకి నెట్టారని.. జగన్ కోసం బలైన మొదటి వ్యక్తి అతనేనన్నారు. ఇలాంటి బాధితులకు సహాయం అందించి.. వారి కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేస్తానన్నారు. జగన్ బాధితులకు ఎవరైనా 7816020048 వాట్సాప్ నంబర్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చన్నారు. జగన్‌తో ఏపీకి ప్రమాదమని.. ఆయన పాలనలో రాష్ట్రంలో కోలుకోలేని విధంగా దెబ్బతిందని విమర్శించారు. ఐదేళ్లలో ఆయన చేసిన విధ్వంసం అంతా ఇంత కాదన్న ఏబీ.. విలువైన సమయం సైతం వృథా అయ్యిందన్నారు. ప్రజలను కులాలు, వర్గాలుగా విడదీస్తారన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తనను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు

## పొడగించాలి.. లబ్ధిదారుల డిమాండ్

రామవరం, ఏప్రిల్ 13: రాజీవ్ యువ వికాసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియలో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్ సమస్య ఉండటంతో పాటు వెబ్‌సైట్ సరిగ్గా పనిచేయకపోవడంతో అప్లై చేయడం కుదరడం లేదు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా డిమాండ్ చేశారు.వెబ్ సైట్ మందకొడిగా పనిచేస్తుండటంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకుంటున్న దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యాకూబ్ పాషా అన్నారు. ఆన్‌లైన్ సక్రమంగా పనిచేయని కారణంగా వేల సంఖ్యలో దరఖాస్తుదారులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ గడువును పొడిగించాలని కోరారు. పథకం పట్ల దరఖాస్తుదారులకు సరైన అవగాహన లేకపోవడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు




రాకపోవడానికి ఒక కారణం అవుతుందని, రాజీవ్ యువ వికాసం పథకం పట్ల అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మండిపడ్డారు. అధికారుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే ఆన్‌లైన్ గడువు పెంచడంతోపాటు, ప్రజలకు ఈ పథకం పట్ల అవగాహన కల్పించేలా అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సర్పంచులు లేరు.. ప్రత్యేకాధికారులు రారు.. పడకేసిన పారిశుధ్యం

ఝరాసంగం, ఏప్రిల్ 13 : బీఆర్ఎస్ సర్కార్ హయాంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పల్లెప్రగతి, పట్టణ ప్రగతి పేరిట పనులు చేపట్టేవారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సర్పంచులు లేరు.. నియమించిన ప్రత్యేకాధికారులు రారు.. ఫలితంగా పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. సర్పంచుల పదవీ కాలం ముగిసిన తర్వాత పంచాయతీల పాలనావ్యవహారాలను చూసేందుకు ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది.మండల, డివిజన్ స్థాయిలోని గెజిటెడ్ ఉద్యోగులకు మూడు కంటే ఎక్కువ పంచాయతీల బాధ్యతలు అప్పగించింది. వారికి ఇప్పటికే పని భారం అధికంగా ఉండడంతో పంచాయతీల బాధ్యతలను చూడడంలో ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. సొంత శాఖ విధులతోపాటు ఉన్నతాధికారుల సమీక్షలు, సమావేశాలు, ప్రభుత్వ పథకాల ప్రారంభ కార్యక్రమాలకు హాజరుకావడం వంటి బాధ్యతలు ఉండడంతో ప్రత్యేకాధికారులు ఏనాడూ గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న దాఖలాలు



లేవు.పందులు స్వైరవిహారం..ఝరాసంగం, కుప్పానగర్ పంచాయతీలలో సేకరించిన చెత్త డంపింగ్ యార్డులో వేయకుండా ఊరిబయట రోడ్డు పక్కల, అడవిలో దంపు చేయడంతో మూగజీవులు అందులో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తింటున్నాయి. దీంతోపాటు ఝరాసంగం మండల కేంద్రంలో ఓ ఇంటి పక్కల కొన్ని నెలల తరబడి మురుగు నీరు నిల్వ ఉండడంతో మూడు కంటే ఎక్కువ పంచాయతీల బాధ్యతలు చిన్న కుంటను తలపిస్తుంది.కాలువల్లో మురుగు పేరుకుపోవడం, కొన్నిచోట్ల మురుగు కాలువలు లేక మురుగు నీంతా రోడ్లపై, వీధుల్లో ప్రవహిస్తుంది. అందులో పందులు స్వైరవిహారం చేయడం ఓ వైపు దుర్గంధం వెదజల్లుతుండటం మరోవైపు దోమలు విజృంభిస్తుడటం బ్లీచింగ్, ఫాగింగ్ వంటివి కనీసంగా కూడా కానరాకపోవడం వంటి కారణాలతో పల్లెలో ప్రజలు విలవిల్లాడిపోతున్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




ఆంధ్రప్రదేశ్ ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న ఆర్పీ సిసోడియాను చేనేత, జౌళి పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న జయలక్ష్మికి రెవెన్యూశాఖ అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. ఐటీశాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేనికి ఏపీ హెచ్‌ఆర్‌డీఐ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించింది. రైతు బజార్ల సీఈవోగా కే మాధవీలత, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని నియమించింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డిని నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన

## మహానుభావుడు అంబేద్కర్ : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్, ఏప్రిల్ 13 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఇవాళ దౌల్తాబాద్ మండలంలోని ముబారస్ పూర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని కొనియాడారు.ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పోరాడిన మేధావి అంబేద్కర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని సామాజిక అభివృద్ధికి పాటుపడాలని కోరారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు. సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారన్నారు. ఇవాళ దౌల్తాబాద్ మండలంలోని ముబారస్ పూర్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పరితపించిన మహానుభావుడని కొనియాడారు. మాజీ సీఎం కేసీఆర్ దేశానికి స్ఫూర్తిగా హైదరాబాద్ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే ప్రభుత్వం



సంకెళ్లు వేయడం సరికాదని, నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా నిషేధం విధిస్తే సంకెళ్లు బద్దలు కొట్టి జయంతిని ఘనంగా నిర్వహిద్దమన్నారు. అక్షరమే ఆయుధంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యా కుసుమం అసమానతలు, అంటరానితనం నిర్మూలనకై అహర్నిశలు పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అంబేద్కర్ అని కొనియాడారు.తరతరాల భవిష్యత్తుకై రాజ్యాంగం ద్వారా బలమైన పునాది వేసిన అంబేద్కర్ స్ఫూర్తితో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రగతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. కేసీఆర్ దళిత బంధు పథకం మండలంలోని మహమ్మద్ షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేశామని, దళితుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం కేసీఆర్ చేశారని అన్నారు.రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు.

# బీటెక్ బయో టెక్నాలజీ రెగ్యులర్ కోర్సును ప్రభుత్వ యూనివర్సిటీల్లో ప్రారంభించాలి: డాక్టర్ అడ్డగట్ల రవీందర్

**ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్రంలోని ఓయూ, జేఎన్టీయూ, కాకతీయ, శాతవాహన, మహాత్మా గాంధీ వంటి ప్రభుత్వ యూనివర్సిటీలలో బీటెక్ బయోటెక్నాలజీ రెగ్యులర్ కోర్సును 2025-26 విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని ఓయూ అధ్యాపకుడు డాక్టర్ అడ్డగట్ల రవీందర్ డిమాండ్ చేశారు. కొవిడ్ లాంటి ఎన్నో మహమ్మారులను నియంత్రించే వాక్సిన్ ను బయోటెక్నాలజీ నిపుణులేనని గుర్తు చేశారు.మానవాళి మనుగడకి ముందుచూపుతో, భవిష్యత్ బయోవార్ మహమ్మారులను, పెను సవాళ్లను ఎదుర్కొనే విధంగా మానవాళి బంగారు భవిష్యత్ కోసం కష్టపడుతున్నారని డాక్టర్ అడ్డగట్ల రవీందర్ చెప్పారు. బయోటెక్నాలజీ విభాగంపై సామాజిక స్పృహయే వేలాది తెలంగాణ నిరుపేద విద్యార్థులకు ఊరట అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ యూనివర్సిటీలో ఎంసెట్ మెరిట్‌తో నిరుపేద విద్యార్థులకు స్థానిక కళాశాలలో ఇంజినీరింగ్ విద్యా ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో అభ్యసించే సువర్ణ అవకాశం




లభిస్తుందని అన్నారు. దేశమంత ఒక రూల్, కానీ మన తెలుగు రాష్ట్రాలలో మరో రూల్ ఉందని ఆరోపించారు.దీంతో మన తెలుగు రాష్ట్ర విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి కారణంగా ఒక్కో విద్యార్థికి రూ.15-20 లక్షల ఆర్థిక భారం పడుతోందని వాపోయారు. ఎంపీసీ విద్యార్థులు ఐఐటీ జేఈఈ పరీక్ష ద్వారా ఐఐటీ, ఎన్ఐటీలలో ప్రవేశం పొందవచ్చని వివరించారు. కానీ బైపీసీ విద్యార్థులు ఆ కోర్సులో చేరేందుకు అవకాశం లేదని అన్నారు. దాంతో వారు పక్క రాష్ట్రాలకు వెళ్లి లక్షల ఖర్చుతో బీటెక్ చదువుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బైపీసీ విద్యార్థులకు సైతం బీటెక్ బయోటెక్నాలజీలో చేరేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో ఇప్పటికే ప్రైవేటు యూనివర్సిటీలలో బైపీసీ విద్యార్థులకు బీటెక్‌లో చేరేందుకు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. కొవిడ్ పరిణామాలతో ప్రపంచ వ్యాప్తంగా బయోటెక్నాలజీ రంగానికి ప్రాధాన్యం పెరిగిందని, ఈ రంగంలో నిపుణుల కొరతను అధిగమించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని చెప్పారు.

# రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్దాం : మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**తాండూరు, ఏప్రిల్ 13:** ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ఊరువాడ ఒక్కటై కదిలి భారీగా తరలివెళ్లి విజయవంతం చేద్దామని తాండూరు మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇవాళ తాండూరులోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని తాండూరు, యాలాల, పెద్దేముల్ మండలాల బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.పార్టీ సీనియర్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.భూగర్భజలాలు అడుగంటి చేతికి వచ్చిన పంటలు ఎండిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. 16 నెలల కాంగ్రెస్



పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి చేష్టలు చూశాక ప్రజలందరూ మళ్లీ కేసీఆరే సీఎం కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారకుండా కష్టకాలంలో ప్రజలకు తోడుంటూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేసేవారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.బీఆర్ఎస్‌ను నమ్ముకున్నవారికి ఎప్పుడు మంచే జరుగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఊరూరా బీఆర్ఎస్ జెండాలు ఎగరడం ఖాయమన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగను జరుపుకుంటున్నామని.. ఇంటి పండుగలా ఈ వేడుకలకు తాండూరు నియోజకవర్గం ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. అందుకోసం ప్రత్యేక వాహనాలను పెట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యాలాల మండల అధ్యక్షుడు రవిందర్‌రెడ్డి, తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, నాయకులు రమేశ్, శకుంతల, ఉమాశంకర్ తదితరులున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అంతా సిద్ధం.. రేపే జీవో రిలీజ్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 13:** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్ కమిటీ తుది సమావేశం జరిగింది. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చట్టం విధివిధానాలను వివరించే జీవోను రేపు జారీ చేస్తామని తెలిపారు.సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, వన్-మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జీవో జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది.షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15 శాతం రిజర్వేషన్లను హేతుబద్ధీకరించడం ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం లక్ష్యం. ఇందులో 59 ఎస్సీ ఉప కులాలను పరస్పర వెనుకబాటుతనం ఆధారంగా మూడు గ్రూపులుగా విభజించారు.



గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన 15 వర్గాలు ఉన్నాయి. మొత్తం ఎస్సీ జనాభాలో ఈ వర్గాలకు చెందిన వారు 3.288 శాతం ఉన్నారు. వారికి ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించారు. మధ్యస్తంగా ప్రయోజనాలను పొందే 18 వర్గాలను గ్రూప్ 2లో చేర్చారు. మొత్తం ఎస్సీ జనాభాలో వీరు 62.74 శాతం ఉండగా.. 9 శాతం రిజర్వేషన్లను కేటాయించారు. సాపేక్షంగా మెరుగైన 26 వర్గాలకు గ్రూప్ 3లో చేర్చారు. వీరు ఎస్సీ జనాభాలో 33.963 శాతం ఉండగా.. 5 శాతం రిజర్వేషన్లు పొందనున్నారు.కాగా, ఎస్సీ వర్గంలో క్రిమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్ కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబ డిందని ఆయన హామీ ఇచ్చారు.2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని అన్నారు. తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్క ల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మె ఎత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

# దొడ్డు రకం వరి ధాన్యంకు రూ. 500 బోనస్ ఇవ్వాలి : బీఆర్ఎస్ నేత జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట, ఏప్రిల్ 12:** ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వరి ధాన్యంలో తేడా లేకుండా దొడ్డు వడ్లకు సైతం రూ. 500 బోనస్ ఇవ్వాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, నేడు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్న ధాన్యంకు మాత్రమే బోనస్ ఇవ్వడం అంటే రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు.10 లక్షల మందికి పైగా రుణమాఫీ కాని వారు ఉన్నారని, ప్రభుత్వం మాత్రం రుణమాఫీ పూర్తయిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. పంట సాగు చేసే సమయంలో ఇవ్వాల్సిన రైతు భరోసా పంట పూర్తి కావొస్తున్నా వేయడం లేదని, ఇప్పటికే ఒక విడత రైతు బందు ఎగొట్టారని విమర్శించారు..కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అన్న కాంగ్రెస్ నాయకులు నేడు కరువు కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారంగా పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దన్నారు.అధికారంలోకి వొస్తే పూర్తి చేసేవాళ్లం..కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినా, వాటిలోకి నీళ్లు విడువడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులతోపాటు ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సారి అధికారంలోకి వొస్తే పూర్తి చేసే వారమన్నారు.ఎమ్మెల్యేగా గెలువగానే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలోని చిన్న కాలువలు పూర్తి చేసి.. చెరువు కుంటలు నింపి సస్యశ్యామలం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని..ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వరి ధాన్యంలో




తేడా లేకుండా దొడ్డు వడ్లకు సైతం రూ. 500 బోనస్ ఇవ్వాలని మండల పేర్కొన్నారు. ఎన్నికల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, నేడు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్న ధాన్యంకు మాత్రమే బోనస్ ఇవ్వడం అంటే రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు బీఆర్ఎస్ పార్టీ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి. అదేవిధంగా అసెంబ్లీలో ప్రస్థావించడం జరిగిందన్నారు. మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.6 గ్యారంటీలు, 420 హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య పేర్కొన్నారు. సన్న బియ్యంలో నూకలే ఎక్కువ ఉంటున్నాయని ఆయన విమర్శించారు. సాగునీటి కాలువలు పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ఆయన ప్రశ్నించారు.దేవుళ్ల మీద ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయకుండా దేవుళ్లను కూడా మోసం చేశాడని ఆయన విమర్శించారు. కేసీఆర్ చలవతో నేడు పుష్కలంగా వరి ధాన్యం పండుతుందని, రూ. 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి,

# సెలవు రోజు కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

**రామాయంపేట, ఏప్రిల్ 13 :** రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను సెలవు రోజు కూడా తీసుకోవడం జరుగుతుందని రామాయంపేట ఎంపీడీవో షాజులుద్దీన్ పేర్కొన్నారు. ఇవాళ ఎంపీడీవో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్వైవి ఆర్వైవి దరఖాస్తులకు ఏప్రిల్ 14వ తేదీ (సోమవారం) చివరి రోజు అయినా దరఖాస్తుల ప్రక్రియ సాయంత్రం 5గంటల వరకు మండల కేంద్రంలో కొనసాగు తుందన్నారు రామాయంపేట ఎంపీడీవో షాజులుద్దీన్.దరఖాస్తులకు ఏప్రిల్ 14వ తేదీ (సోమవారం) చివరి రోజు అయినా దరఖాస్తుల ప్రక్రియ సాయంత్రం 5గంటల వరకు మండల కేంద్రంలో కొనసాగు తుందన్నారు.ఇప్పటికే




1500లకు పైగా ధరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి ఈ పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం.. ఉచితంగా పక్షి గూళ్లు, నీళ్ల తొట్టెలు పంపిణీ

**కాప్రా, ఏప్రిల్ 13:** పర్యావరణాన్ని కాపాడటంలో మొక్కలతోపాటు పక్షిజాలం చాలా ముఖ్యపాత్రలు పోషిస్తాయని తెలిసిందే. పర్యావరణంలో భాగమైన వాటిని సంరక్షించేందుకు అందరూ ముందుకు రావాలని అంటున్నారు పర్యావరణవేత్త నంబూరి కృష్ణం రాజు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంతో పాటు, పక్షి సంపదను పరిరక్షించే కార్యక్రమాలను చేపట్టేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని నంబూరి కృష్ణం రాజు సూచించారు. ఇవాళ ఈశ్వరిపురి కాలనీ హై టెన్షన్ రోడ్‌లోని ఆయన నివాసం వద్ద పక్షి గూళ్లు, పక్షుల దాన, నీళ్ల తొట్టెలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ప్రతీ ఆదివారం తన నివాసం వద్ద పక్షి గూళ్లను, నీళ్ల తొట్టెలను, దానాను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

# తల్లిదండ్రులు మృతి.. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ముగ్గురు పిల్లలు

**అహ్మదాబాద్ :** వాంతులతో భార్యాభర్తలిద్దరూ చనిపోగా.. వారి ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆత్మహత్యాయత్నం చేశారా..? ఎవరైనా హత్యాయత్నానికి పాల్పడ్డారా..? అన్న విషయంలో స్పష్టత లేదు.వివరాల్లోకి వెళ్తే.. గుజరాత్‌లోని సంబర్కాంత జిల్లాలోని వడాలి పట్టణానికి చెందిన విను సాగర్(42) ఆయన భార్య కోకిలబెన్(40) తన ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నారు. అయితే శనివారం ఉదయం విను సాగర్, కోకిలబెన్, ముగ్గురు పిల్లలు వాంతులతో బాధపడడాన్ని ఇరుగుపొరుగు వారు గమనించారు. దీంతో అంబులెన్స్‌లో వారిని వడాలిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించారు.వాంతులతో భార్యాభర్తలిద్దరూ చనిపోగా.. వారి ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆత్మహత్యాయత్నం చేశారా..? ఎవరైనా హత్యాయత్నానికి పాల్పడ్డారా..? అన్న విషయంలో స్పష్టత లేదు.వారి పరిస్థితి



విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హిమ్మత్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు పోలీసులు. చికిత్స పొందుతూ భార్యభర్తలిద్దరూ చనిపోయారు. ఇక ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టా డుతున్నారు. ముగ్గురు పిల్లల్లో ఒక అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. కూతురు వయసు 19 ఏండ్లు కాగా, కుమారుల వయసు 18, 17 ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యాయత్నం చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఏపీ బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనలో మరో ఇద్దరు మృతి.. ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ లో అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణసంచాతయారీ కేంద్రంలో ఆదివారం బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనలో మరో ఇద్దరు మృతి చెందారు. పరిశ్రమలోని బాణసంచా పేలుడికి గురు చనిపోగా, ఆరుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రికి తరలించారు.కాగా చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు చనిపోవడంతో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. మృతులు అప్పికొండ తాతబాబు, సంగ రాతి గోవింద్, దాడి రామలక్ష్మి, దేవర నిర్మల, పురం పాప, గుంపిన వేణుబాబు, శానవెల్లి బాబు రావు, చదలవాడ మనోహ ర్‌లుగా గుర్తించారు.



ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్‌వంగల పూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనను సీఎం చంద్రబాబు మంత్రిఅనితనుఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.

# ఆస్తి వివాదం.. మహిళకు మద్యం తాగించి హత్య

**లక్నో :** ఆస్తి వివాదాలతో ఓ మహిళను దారు ణంగా హత్య చేశారు. ఈ ఘటన ఉత్తరప్ర దేశ్‌లోని ఎటవాలో చోటు చేసుకు ంది.వివరాల్లోకి వెళ్తే.. ఎటవాకు చెందిన శివేం ద్ర యాదవ్(26), గౌరవ్(19) అనే ఇద్దరు కలిసి వ్యాపారం చేస్తున్నారు. అయితే వీరిద్దరికి అంజలి(25) అనే మహిళతో ఆస్తి వివాదాలు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో ఆమెకు ఆస్తి పత్రాలు ఇస్తామని నమ్మబలికి బయటకు పిలిపించారు యాదవ్, గౌరవ్. అనంతరం ఆమెకు పీకల దాకా మద్యం తాగించి చంపేశారు. అనంతరం డెడ్‌బాడీని ఓ నదిలో పడేశారు.ఇంటి నుంచి వెళ్లాక ఐదు రోజుల వరకు కూడా ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు



పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శనివారం నది ఒడ్డున అంజలి మృతదేహం కనిపించింది. అంజలి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అంజలిని తామే హత్య చేసినట్లు శివేంద్ర యాదవ్, గౌరవ్ పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. వీరిని రిమాండ్‌కు తరలించారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తైత్తిరీయోపనిషత్తు, శ్రీరామ శతకం పుస్తకావిష్కరణలు





**సిద్దిపేట:** జక్కని వెంకటరాజం రచించిన తైత్తిరీయోపనిషత్తు, శ్రీరామ శతకంల పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం సిద్దిపేట జిల్లా వెంకటాపురంలోని తపోక్షేత్రం లో ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖపూర్వ అధ్యక్షులు సభాధ్యక్షతన ఘనంగా జరిగింది. ఆచార్య డా.రేకా అశోక్ కుమార్, కుప్ప శ్రీపాద శర్మ లు పుస్తకాలను ఆవిష్కరించారు. తదుపరి బైసా దేవదాసు, వీణాదాసు దంపతులకు వెంకటరాజం పుస్తకాలను అంకితం ఇచ్చారు. కార్యక్రమంనకు ప్రముఖ సాహితీవేత్త డా. చిటికెన కిరణ్ కుమార్, కందుకూరి శ్రీరాములు, గంజి యాదగిరి, జక్కని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య



**వేములవాడ:** వేములవాడ పట్టణంలోని మహా లింగేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద ఆదివారం రాత్రి నాగయ్య పల్లి గ్రామానికి చెందిన చెట్టిపల్లి పరశురాం (39) దారుణ హత్యకు గురయ్యాడు. దుండగులు మద్యం మత్తులో గొడ్డలితో అత్యంత కిరాతకంగానరికి చంపారు. మృతుడు పర్శరాం గత కొంతకాలంగా డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం.

సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సివుంది.

# రాజన్న ను దర్శించుకున్న దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్





**వేములవాడ :**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ ఈ .శ్రీనివాస్ రావు, ఆదివారం దర్శించుకున్నారు స్వామి వారికి కోడె మొక్కు చెల్లించు కొన్న పిదప స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు .ఆలయ ఈ ఈ ,రాజేష్,ఏ ఈ ఓ శ్రవణ్ పర్యవేక్షకులు శ్రీకాంత్ లడ్డు ప్రసాదం అందజేశారు

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో మోకీలు మార్పిడి ఆపరేషన్లు

**వేములవాడ :**



వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆదివారం ఇద్దరికి మోకీలు మార్పిడి ఆపరేషన్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ ఆసుపత్రులలో మోకీలు మార్పిడి ఆపరేషన్లకి వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ప్రసిద్ధి గాంచింది. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో42 మోకీలు మార్పిడి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్లు అనిల్, శశికాంత్ మరియు మత్తు వైద్యులు డా.తిరుపతి మరియు ఇతర సిబ్బంది లను సూపరిండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు.

# క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు :** క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని %వీ×+% కీ చెందిన బాడీ బిల్డర్ కె. శ్రీనివాస్ ఇటీవల ముంబైలో నిర్వహించిన నాచురల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించడం పట్ల ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు.

# వేములవాడ రాజన్న గుడి విస్తరణలో ఆనువంశిక అర్చకులకు ప్రాతినిధ్యం కొరకై శృంగేరి పీఠాధిపతుల వద్దకు వెళ్లాలని ఆనువంశిక అర్చకుల నిర్ణయం!

**వేములవాడ** వేములవాడ, ఏప్రిల్ 13: దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ రాజన్న గుడి విస్తరణ, పునర్ నిర్మాణకార్యక్రమాలలో ఆనువంశీక అర్చక బ్రాహ్మణ్యానికి తగిన ప్రాతినిధ్యం కల్పించడానికై శ్రుంగేరి పీఠాధిపతుల వద్దకు ఒక ప్రతినిధి వర్గంగా వెళ్ళి చర్చించాలని ఆదివారం ఉదయం వేములవాడ శంకర మఠంలో జరిగిన ఆనువంశిక ఆర్చక బ్రాహ్మణ ట్రస్టు సర్వసభ్యసమావేశం ఒక తీర్మాణం చేసింది. వేములవాడ ఆలయాన్ని యాదగిరిగుట్టలాగా విస్తరించడానికై 2015లో అప్పటి టిఆర్ ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి ముఖ్యమంత్రి కెసీఆర్ వేములవాడ ఆలయాన్ని కుటుంబంతో సందర్శించి, ఆలయ విస్తరణకై విటిడిఏ ఏర్పాటు చేసి, 400 కోట్ల రూపాయలు వెచ్చించనున్నట్లు ప్రకటించారు. ఆ తదుపరి కొన్నాళ్ళకు కరోనా రావడం వల్ల విస్తరణ పనులు ఆగిపోయాయి. తిరిగి రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, వేములవాడ దేవస్థానం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాలు తెర మీదకు వచ్చాయి. స్థానిక శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఈ విషయంలో చొరవ తీసుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని రావడంతో 70 కోట్ల రూపాయల బడ్జెట్ ను మంజూరీ చేశారు. గత ఏడాది నవంబర్ 20న వేములవాడ ను సందర్శించి, విస్తరణ కార్యక్రమాలకు పునాది రాయి వేశారు. రానున్న జూన్ 15 తేదీ నుండి ఆలయ విస్తరణ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ విస్తరణ కార్యక్రమాలలో తమను భాగస్వామ్యం చేయాలని, విటిడిఏ లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ శృంగేరి వెళ్ళి పెద్ద స్వాములు, చిన్న స్వాములను కలిసి రావాలని సర్వసభ్య సమావేశం తీర్మాణించింది. సమావేశానికి ట్రస్టు అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అధ్యక్షత వహిస్తూ, వేములవాడ రాజన్న దేవస్థానంలో గత 1200 సంవత్సరాల నుండి ఇక్కడి



ఆనువంశీక బ్రాహ్మణులు పూజలు చేస్తున్నారని, ఇక్కడి ఆనువంశీక అర్చక ప్రతినిధులకు తగిన భాగస్వామ్యం కల్పించాలని, 1970-74లో జరిగిన తొలి విస్తరణ దశలో తగిన ప్రాతినిధ్యం అప్పటి అధికారులు కల్పించారని అన్నారు. ఈ సారి మాత్రం కేవలం శృంగేరి పీఠాధిపతులను సంప్రతిస్తూ, తమ అభిప్రాయాలకు చోటు కల్పించక పోవడం విచారకరమని అన్నారు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎండోమెంట్స్ రెవిన్యూ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంట్స్ కమీషనర్ శ్రీధర్ ను కలుస్తామని, వినతి పత్రాలను అందజేస్తామని అన్నారు. రాజన్న ఆలయంలో ఖాళీలుగా ఉన్న 22 పరిచారక పోస్టులను ఆనువంశీక పురోహితులతో భర్తీ చేయాలని, గత 13 ఏళ్ళ నుండి అర్చకుల రిక్రూట్ మెంట్స్ లెవని, ఇది శోచనీయమని ప్రధాన కార్యదర్శి డా. మామిడిపల్లి రాజన్న అన్నారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019లో ఆనువంశీక అర్చకత్వాన్ని పెద్ద దేవాలయాలకు పునరుద్ధరించారని, తెలంగాణా రాష్ట్రంలో వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, ధర్మపురి, కొండగట్టు, వేయి స్తంభాల గుడి, బల్కంపేట, కొమురవెల్లి , కీసరగుట్ట దేవస్థానాలలో పునరుద్ధరించాలని సర్వసభ్యసమావేశం డిమాండ్ చేసింది. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేస్తామని ఆనువంశిక నాయకులు ఉపాధ్యాయుల సాంబశివుడు, వజ్జల సతీష్, సంకేపల్లి నాగేంద్రశర్మ, ఎం,కె.మూర్తి తదితరులు అన్నారు. సమావేశానికి 128 ఆనువంశీక కుటుంబాలకు చెందిన అర్చకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలి



**యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**రామేశ్వరంబండ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ**
**అతి త్వరలో సొంత నిధులతో అంబేద్కర్ భవన నిర్మాణం..**





**పటాన్ చేరు :**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50% రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు.. 20 లక్షల రూపాయల సొంత నిధులచే అంబేద్కర్ భవనం నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల తాను లండన్ వెళ్లినప్పుడు అంబేద్కర్ విద్యను అభ్యసించిన కళాశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థికి కరీంనగర్ ఎంపీ సెంట్రల్ మినిస్టర్ బండి సంజయ్ చేతులమీదుగా ట్యాబ్ అందజేత



**ముఖరంపురా:** స్థానిక ముఖరంపురాలోని శ్రీ చైతన్య ఐపీఎల్ పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి బొజ్జ అజితేష్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలో ప్రథమ స్థానంలో నిలిచి లెనోవో టాబ్ ను గెలుపొందారని పాఠశాలల ఏజీఎం ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఎంపీ సెంట్రల్ మినిస్టర్ విద్యార్థిని అభినందించి ట్యాబ్ ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ %వీ%.సునీల్ కాంత్ మాట్లాడుతూ ఐఐటి విద్యతో పాటు శ్రీ చైతన్య విద్యార్థులు జాతీయస్థాయి ఒలంపియాడ్ పరీక్షలలో సత్తా చాటుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో కోఆర్డినేటర్ ప్రవీణ్ ఐపీఎల్ ఇంచార్జ్ %జీ%.మోహన్,ఒలంపియాడ్ ఇన్చార్జి విష్ణువర్ధన్, ఏవో మనోహర్ రెడ్డి మరియు అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆ "పూర్వ"సమ్మేళనం

**• 38 సంవత్సరాల తర్వాత కలిసిన పాత మిత్రులు • గురువులకు సన్మానం • ఉన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు**

**/నరసింహుల పేట ఏప్రిల్ 13:** 1986 బి87 సంవత్సరంలో జడ్పీఎస్ఎస్ నర్సింలపేట పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారంలో చదువుకున్న పాఠశాలలో కలిసి పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు అలనాటి గురువులు దాస్యం వెంకటేశ్వర స్వామి, దాస రోజు దక్షిణమూర్తి, కొండారెడ్డి, లచ్చిరెడ్డి లను శాలువాలతో సన్మానించి పాదాభివందనం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం తర్వాత కలిసిన మిత్రులు సమాజంలోని మంచి చెడులను భావితరాలకు అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, రవి, వెంకన్న, సుల్తానా బేగం, మంజుల రాణి, సునీత, పద్మజ, సరళ, భిక్షం, సురేందర్ రెడ్డి, నాగిరెడ్డి, జైపాల్ రెడ్డి విజయ, వనజ, జహూర్, భద్రయ్య తిరుమలేష్, నరసయ్య, ఫజల్, మహమ్మద్, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ పోస్టల్ యూనియన్ల నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం**
**- బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్....**



**కరీంనగర్ :** భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి, పోస్ట్‌మాన్ , ఎమ్.టి.ఎస్ విభాగాలకు సంబంధి ంచిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ల నూతన కార్యవర్గాన్ని కరీంనగర్ ప్రధాన పోస్టాఫీస్ లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి బిఎంఎస్ విశ్వసనీయ వేదికగా నిలుస్తుం దన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఉద్యోగి తన పనిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోస్టల్ సూపర్వైజర్ అసోసియేషన్ ఆర్ఆర్ కార్యదర్శి కె.వి. పవన్‌కుమార్ మాట్లాడుతూ బీఎంఎస్ లో చేరడం ఉద్యోగుల భవిష్యత్‌కు దోహదపడుతుందని, సంఘ బలమే హక్కుల సాధనకు మార్గమన్నారు. ఉద్యోగులు ఐక్యంగా నిలబడితే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గ్రూప్ సి డివిజన్ అధ్యక్షునిగా పంగ అంజయ్య, ఉపాధ్యక్షునిగా బైరి ప్రదీప్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సకినాల అనిల్‌కు మార్, కార్యదర్శిగా నాగుల ఆంజనేయులు, సహాయ కార్యద ర్శులుగా పి రమేష్, రాజమల్లు , సంఘటన కార్యదర్శిగా జంపాల సాయిక్రిష్ణ లను, భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ – పోస్ట్ మాన్ , ఎమ్ టి ఎస్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షునిగా దాడి మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మిట్టపల్లి సదయ్య, కార్యదర్శిగా ఓరుగంటి విష్ణువర్ధన్, సహాయ కార్యదర్శిగా చౌహన్ లఖన్, కోశాధికారిగా రేగుల రాజ్ కుమార్ లని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు

## ప్రజా సమస్యల పరిష్కరించడంలో

# తన వంతు కృషి చేస్తా

## మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు









**రామచంద్రాపురం, :** ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తున్నానని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. శనివారం రాత్రి తెల్లాపూర్ నైబర్ హూడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా నిర్వహిస్తున్న క్రీడ పోటీల ముగింపు కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఎప్పుడు వచ్చినా తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ ఇక్కడి సమస్యలను తన దృష్టికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఇక్కడ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని వివరించారు. రేడియన్ రోడ్డు విషయంలో స్థానికులు తన దృష్టికి తీసుకుని వచ్చిన వెంటనే సుమతీత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారం పాల్గొనడానికి వచ్చినప్పుడు ఇక్కడి స్థానికులు పోస్ట్ ఆఫీస్ కావాలని అడగడం జరిగిందన్నారు. గెలిచిన వెంటనే కేంద్రంతో మాట్లాడి తెల్లాపూర్ కు పోస్ట్ ఆఫీస్ ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు రవాణా వ్యవస్థను మెరుగుపరి చేందుకు రైల్వే ఉన్నత అధికారులతో పలుమార్లు సమావేశం నిర్వహించి తెల్లాపూర్ నుంచి ఎంఎంటీఎస్ రైలు సర్వీస్లను పెంచడం జరిగింది అన్నారు. రేడియల్ రోడ్డు నుంచి తెల్లాపూర్ రైల్వే స్టేషన్ కు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ను మంజూరు చేయించడం జరిగిందని ఆ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కొల్లూరు రింగ్ రోడ్డును ఆనుకొని నాగులపల్లి నుంచి వెలిమెల రైల్వే ట్రాక్ పై వద్ద నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. ఇక్కడ ప్రజలు ఎలాంటి సమస్య తీసుకొని వచ్చిన వెంటనే స్పందించి ఒక ప్రజా సేవకుడు మాదిరిగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇక్కడ ప్రజలు వాయు కాలుష్యం, నీటి కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంపై త్వరలో సంబంధిత అధికారులతో కలిసి ఈ ప్రాంతంలో పర్యటిస్తానని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తేనా కోరిక త్వరలో అంబులెన్స్ ఇస్తానని తెలిపారు. అనంతరం తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ మాట్లాడుతూ తెల్లాపూర్ లో ఏ సమస్య వచ్చిన తేనా ముందుండి సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తుందని వివరించారు. గేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసుల మధ్య మరింత స్నేహభావం పెంచాలని గత మూడేళ్లుగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటిసారి క్రీడా పోటీలు నిర్వహించినప్పుడు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ ప్రస్తుతం 1000 మందికి క్రీడాకారులు వివిధ క్రీడా పోటీలో పాల్గొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ సహకారంతో నిరుపేద విద్యార్థులకు లాప్టాప్ లు అందించడం జరిగిందని తెలిపారు.

## భారత రాజ్యాంగ పితామహుడు

# – డా: బి ఆర్ అంబేద్కర్

### (14 ఏప్రిల్ "డా: బి ఆర్ అంబేద్కర్ జయంతి" సందర్భముగా)

1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

**భారత రాజ్యాంగ పితామహుడు:**

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

**అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్:**

భీమ్ జయంతి శుభ గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబాసాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కులరహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు. మేధావిగా పలు గ్రంథాలను రచించిన అంబేద్కర్ చొరవతో పని గంటలను 12 నుంచి 8 గంటలకు కుదించడం, ఆర్‌బిఐ స్థాపనకు పునాదులు వేయగలిగారు.

అంబేద్కర్ రచించిన ఆత్మకథను తన పూర్వ సంస్థ కొలంబియా విశ్వవిద్యాలయం పాఠ్యాంశంగా కూడా తీసుకోవడం తన స్థాయిని రుజువు చేస్తున్నది. ప్రఖ్యాత లండన్ మ్యూజియంలో కార్ల్ మార్క్స్ విగ్రహ సమీపాన అంబేద్కర్ విగ్రహం కూడా ఏర్పాటు చేయడం ఆయన చేసిన అపార కృషికి తార్కాణం. కుల వివక్ష కోరలు చాచిన కాలంలో క్షణ క్షణం వివక్షను ఎదుర్కొంటూనే, చదువుపై ఏకాగ్రత పెట్టి ఆర్థికశాస్త్రంలో అత్యున్నత స్థాయి విద్యను అర్జించి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిని గడించిన అంబేద్కర్ జీవితం ప్రపంచ యువతకు నిత్యం దారి దీపంగా నిలుస్తున్నది, పేద యువతకు ప్రేరణను నింపుతున్నది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వరంగల్ సభను సభకు భారీగా తరలి రండి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు

**నారాయణపేట్ జిల్లా** ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకు పోవాలని మక్తల్ మాజీ శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ రజతతో ఉత్సవాల ను పురస్కరించుకొని ఆదివారం వారి నివాసంలో నిర్వహించిన నియోజకవర్గం స్థాయి సనహాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజా సభకు ప్రతి పల్లె నుంచి భారీగా తరలి రావాల్సిందిగా ఆయన కోరారు బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం సాధించి నా పార్టీ అని అన్నారు పదేళ్లలో కేసీఆర్ పాలనలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకపోగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా మాయమాటలు చెప్పి తప్పించుకోవాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను అధికారులను గ్రామాలలో ఎక్కడికక్కడ నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ ప్రభుత్వ హాయంలో అవినీతికి అదుపు లేకుండా పోయిందని ఎవరికి దొరికినంత వాళ్లు దోచుకోవడం జరుగుతుందని ఆయన విమర్శించారు



ఒకవైపు నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి రైతులు అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆయన అన్నారు రైతుల పొలాలు చేతికొచ్చినవి ఎండిపోవడం వలన రైతులు తమ బాధను ఎవరికి చెప్పుకోవాలి అర్థం కాక ఇబ్బంది పాలవుతున్నారని చెప్పారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రైతుల ఆత్మహత్యలు యువత ఉపాధి లేక ఇబ్బందులు కరువు కాటకాలతో బాధపడడం జరుగుతుంది అని గతంలో ఇప్పుడు అదే పరిస్థితి మళ్ళీ పునరావతం కావడం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకునేంతవరకు ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త వీరిని ఎక్కడెక్కడ నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పి నరసింహ గౌడ్ కే రాజేష్ గౌడ్ రాజేందర్ సింగ్ ఎస్సే రాజు మాజీ జెడ్పిటిసిలు అశోక్ కుమార్ గౌడ్ అరవిందు మాజీ ఎంపీపీ జయరాములు సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఏ మహిపాల్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి రమేష్ రవికుమార్ యాదవ్ లక్ష్మారెడ్డి ఎల్లారెడ్డి శివరాజ్ పటేల్ మక్తల్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు పార్టీ మాజీ సర్పంచులు ప్రతాపరెడ్డి కొత్త కాపు గోవర్ధన్ రెడ్డిసీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సాయిలు గౌడు అన్వర్ హుస్సేన్ జగ్గలి రాములు శివారెడ్డి కొత్త గార్లపల్లి నరసింహారెడ్డి గాలి రెడ్డి అమ్రేషు పేట నరసింహులు శేఖర్ రెడ్డి తరులు పాల్గొన్నారు

# వనజీవి రామయ్య ఆశయ

## సాధన కోసం పని చేయాలి



శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** మన జీవి రామయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని శ్రీనగర్ మాజీ ఉప సర్పంచ్ సంఘసేవకుడు రమేష్ చంద్ పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన వనజీవి పద్మశ్రీ రామయ్య అంత్యక్రియలో లగడపాటి పాల్గొని నివాళు లర్పించారు. అనంతరం సామాజిక సేవకులు ప్రకృతి ప్రేమికుడు శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని తన తుది శ్వాస వరకు పర్యావరణాన్ని కాపాడడంలో తన జీవితాన్ని త్యాగం చేశారని వారి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు శ్రమించాలని పిలుపునిచ్చారు. తర్వాత వనజీవి రామయ్య సతీమణిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని లగడపాటి రమేష్ చంద్ ఓదార్చారు. కార్యక్రమంలో మొక్కల రాజశేఖర్, వీరాచారి, కొండపల్లి రామకృష్ణ, ప్రవీణ్, చిట్టి మల్ల చంద్రశేఖరచారీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సెంట్రల్ పార్క్ లో వాకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సంతాపం తెలియజేసి మౌనం పాటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అంబేద్కర్ఆశయాలను కొనసాగిద్దాం

**అంబేద్కర్ ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ ఇంచార్జీ అందె బాబయ్య**

**షాద్ నగర్ ఏప్రిల్13:** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం శుద్ధి పాలాభిషేకం రంగారెడ్డి జిల్లా ఎస్ సి మోర్చ కార్యదర్శి ససుగోముల శివ శంకర్ ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాద్ నగర్ ఇంచార్జీ అందె బాబయ్యలి హాజరు కావడం జరిగింది.అన్నారం బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి అందెబాబయ్య శుద్ధి చేసి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించడం జరిగింది.
అందెబాబయ్య గారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు.అంబేద్కర్ ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్రధానమంత్రి



నరేంద్రమోదీ దళితులకు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను నరేంద్రమోదీ ఆశయాలను ప్రతి గడప గడప కు తీసుకుపోవాలని అన్నారు. ఈయొక్క కార్యక్రమలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేశ్ గుప్త ఎస్ సి మోర్చ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విట్యాల నరసింహ, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు పిట్టల సురేష్, జిల్లా ఎస్ టీ మోర్చా జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్,జిల్లా నాయకులు బోయ కుర్మయ్య,పసుపుల ప్రశాంత్,అన్నారం బూత్ అధ్యక్షుడు బొక్క కృష్ణయ్య, సీనియర్ నాయకులు కృష్ణాజీ,బొబ్బిలిగామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# అత్యాధునిక ఏఐ టెక్నాలజీ తో

## నాణ్యమైన విద్య అందించండి





**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**షాద్ నగర్ ఏప్రిల్13:** షాద్ నగర్ లో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ 182వ శాఖను షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే అందుబాటులో ఉన్న టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని కోరారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యను అందిస్తే పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్,షాద్ నగర్ శాఖ మేనేజర్ సచిన్, ప్రిన్సిపల్ వెంకట రమణ,అకడమిక్ అడ్వైసర్ ఇమ్రాన్, కొందుర్గ్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,బాలరాజు గౌడ్, పురుషోత్తం రెడ్డి, బచ్చలి నరేష్, మధురాపూర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఎదుట ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

**త్వరలోనే పాలకుర్తి వేదికగా పాదయాత్ర ప్రారంభిస్తాం టీ టీ ఐ ఎఫ్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల**

**పాలకుర్తి** రాష్ట్ర సచివాలయం ఎదుట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల కోరారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐలమ్మ వారసుల తో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, చాకలి ఐలమ్మ పేరిట మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు. ఐలమ్మ వారసులు కడు దయనీయ స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి




చేయాలని కోరారు. జనగామ జిల్లాకు అయిలమ్మ పేరు పెట్టాలని, పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ స్మారక పార్కు నిమిత్తం ఐదు ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఐలమ్మ కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని, ఆ కుటుంబంలోని విద్యావంతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద బ్యాంకులతో సంబంధం లేకుండా 100 శాతం సబ్సిడీతో రుణాలు అందించాలని కోరారు. ఐలమ్మ రక్త సంబంధీకులకు, నిజమైన వారసులకు మహిళా కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. త్వరలోనే డిమాండ్లపై ఐలమ్మ వారసుడు చిట్యాల జంపయ్య నేతృత్వంలో పాలకుర్తి కేంద్రంగా రాష్ట్రవ్యాప్త పాదయాత్ర నిర్వహిస్తామని, త్వరలోనే తేదీలు ప్రకటిస్తామని తెలిపారు.కార్యక్రమంలో చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల యాకయ్య, రమేష్, సంపత్ ( పిచ్చయ్య), రాజశేఖర్, పంతంగి రాజు, చిట్యాల మంజుల, లింగమ్మ, గట్టమ్మ, వెంకటమ్మ, భారతమ్మ, పుష్పలీల, పద్మ, మంగేశ్వరి, సమ్మక్క, నరసమ్మ, సంధ్యారాణి, భవాని, భాగ్యలక్ష్మి, సువర్ణ, జయమ్మ, ఐలమ్మకు సపర్యలు చేసిన అండాలు కూతురు అంజమ్మ, రఘు, లవ ణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# భావోజి జాతరలో బందోబస్తు ఏర్పాట్లను

## పరిశీలించిన: డీఎస్పీ ఎన్ లింగయ్య.





**/ నారాయణపేట్ జిల్లా** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపియస్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లా, కొత్తపల్లి మండలం, తిమ్మారెడ్డిపల్లి వద్ద బావోజి జాతర సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్పీ నల్లపు లింగయ్య పోలీస్ అధికారులకు భద్రత పరమైన సూచనలు చేయడం జరిగింది. తెల్లవారు జామున తేరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగి ఒదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. జాతరలో దొంగతనాలు ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు భక్తులకు అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయాల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓణి ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన



**డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్**

**మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేద్రంలోని బావోజీగూడెం మాజీ సర్పంచ్ అజ్మీర రెడ్డి - బేబీరాణి దంపతుల కూతురి ఓణి ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ వారి వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావ్ , మాజీ ఒడిసిమ్స్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు అచ్యుతరావ్ , కరుణాకర్ రెడ్డి ,ఎల్లంపేట మాజీ సర్పంచ్ తాళ్ళపళ్ళి శ్రీను ,పేపర్ శీను ,దుస్స నర్సయ్య బాలాజీ భాస్కర్ ,అయూబ్ పాష , సోషల్ మీడియా పట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి నూతన దేవాలయ విగ్రహ

## ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొన్నా.



**డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్**

**మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, రాంపురం గ్రామంలో శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దేవాలయ కమిటీ యాదవకులం సంఘం వారిచే శ్రీ శ్రీ గంగమ్మ తల్లి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా.డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు వారి వెంట గాదె అశోక్ రెడ్డి , రామడుగు అచ్యుత రావు కొమ్ము నరేష్ , గుగులోత్ వెంకన్న గుగులోతు రాంబాబు తేజావత్ రవీందర్ తాళ్లపల్లి రఘు హరిచరణ్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి దయాకర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి , రంగారెడ్డి, దిగజార్ల ముఖేష్ , రాంపల్లి రవిపరుశరాములు , రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి

## ఉత్సవాలను జప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సోమవారం కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం జన సమీకరణ కొరకు వివిధ వార్డులు బస్తీలు తిరుగుతూ ఆహ్వాన పత్రికలు, కరపత్రాలు పంచుతూ అధిక సంఖ్యలో హాజరు కావాలని పాత కొత్తగూడెం, మధుర బస్తీ, సన్యాసి బస్తీ, రామాటాకీస్ బస్తి కార్యకర్తలకు ప్రజలకు మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ మధుసూదన్ రావు(చిన్ని), రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ లు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా అధ్యక్షురాలు మేరుగు అనసూర్య, జిల్లా అధ్యక్షులు సబ్బారపు నాగేందర్(బుస్సి), నాయకులు కృష్ణ, బర్ల రాధ పుట్టి సుజాత, బి.తమ్మారావు, వెంకటమ్మ, కాసులమ్మ, మంజు, నాగవేణి కేశమ్మ, పార్వతి, సావిత్రి, బి.శ్రీనివాస్, బి.తమ్మారావు, మల్లేష్, రేగాని బుల్లి, సోను తదితరులు పాల్గొన్నారు.

# వివాహనిశ్చితార్థ వేడుకకు హాజరై ఆశీర్వదించిన.

**టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్,**

**మహబూబాబాద్** మహబూబాబా ద్ మండలం ఇస్లావత్ తండా(మాదవపురం) లో మా..సోదరుడు, సీరోలు మండల యంఈఓ, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయ ఖలసంఘం జిల్లాఅధ్యక్షులు ఇస్లావత్ లచ్చిరాం నాయక్ కూతురు వివాహనిశ్చితార్థ వేడుకకు హాజరై ఆశీర్వదించిన. టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్



శ్రీనివాస్, కురవి మండలఅధ్యక్షులు గుంటి సురేష్, కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి వేణు, మాదవపురం మాజీ సర్పంచ్ ఇస్లావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన

**మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్**

**మహబూబాబాద్** మహబూబాబా ాద్ పట్టణానికి చెందిన ప్రముఖులు శ్రీ పర్కాల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సాయి వివాహ వేడుక హైదరాబాద్ ,కరింగూడ, యల్ కన్వెన్షన్ లో జరుగగా,ఈ యొక్క వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న కొత్త దంపతులకు సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ యస్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు



# నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వధూవరులకు ఆశీర్వదించిన



**గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు**

:- కేసముద్రం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం కి చెందిన లక్కాకుల వినోద-సత్యనారాయణ దంపతుల కుమారుడు వంశీకృష్ణ వివాహం భావనతో జరగగా వివాహ మహోత్సవానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొంతం కోటేష్, చిన్న మల్లయ్య లక్కాకుల సత్యనారాయణ, ఉట్కూరు అశోక్ గౌడ్, చీకటి సురేష్,కీర్తి సురేందర్, పింగళి సంతోష్, చాగంటి శ్రీను, కొండేటి కళాధర్ పాల్గొన్నారు.

# బావోజి జాతరలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ ఎన్ లింగయ్య.



**మద్దూరు, (ఏప్రిల్ 13) :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారిలి ఉత్త ర్వుల మేరకు నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బావోజి జాతర సందర్భంగా భద్రత ఏర్పాట్లను డిఎస్పీ నల్లపు లింగయ్యపరిశీలించి పోలీస్ అధిక ారులకు భద్రత పరమైన సూచనలు చేయడం జరిగింది. ఆదివారం తెల్లవారుజా మున తేరు కార్యక్రమం ప్రశాంతంగా జరిగింద ని ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. జాతరలో దొంగతనాలు ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగి ందని, ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు భక్తులకు అందుబాటులో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయాల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర స్థాయి సదస్సు పోస్టర్ ను

**లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్**



కామేపల్లి ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం కామేపల్లి మండలం పండితపురం తండా లో నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించడం. జరిగింది. 26/04/20 25 న మరిపెడ మండలము మరిపెడ రెవెన్యూ గ్రామం లో ఉన్న భావసంగ్ మహారాజ్ మాకుల క్షేత్ర మ్యారామ యాడీ దేవాలయం దగ్గర జరిగే సదస్సు ను విజయవంతం చేయాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు. ఆ రోజు నా భావసంగ్ మహారాజ్ మాకుల క్షేత్రం లో జరిగే బండ్లు తిరిగే కార్య క్రమం సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్య క్రమం లో మాకుల పూజారి సీతారాం నాయక్ బానోత్, లంబాడీల ఐక్య వేదిక నియోజక వర్గ ఇన్చార్జి బానోత్ ప్రవీణ్ నాయక్, లక్ష్మీ బాయి, రామ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**1998-1999-2000 బ్యాచ్ సిద్ధార్థ స్కూల్ - మరిపెడ.**

**మరిపెడ** 25 సంవత్సరాల తరువాత బాల్య మిత్రులందరం ఒకేచోట కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది గురువులని పూజించుకున్నాం..సన్మానాలు చేశాం..మరొక్కమారు వారి మంచి మాటలని విన్నాం..చిన్ననాటి మిత్రులతో ఆనాటి జ్ఞాపకాలను, చేసిన చిలిపి పనులను, మా గురువులతో వీపులు వాయించుకున్న సందర్భాలని అన్నింటిని గుర్తు చేసుకున్నాం 25 సంవత్సరాల తరువాత మా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంత చేసిన మా గురువులకు,మిత్రులందరికీ ధన్యవాదములు

# వైభవంగా కొనసాగుతున్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర



**మాగనూరు కృష్ణ :** మాగనూరు కృష్ణా ఉమ్మడి మండలాల్లోని పలు గ్రామాల్లో జాతర , రథోత్సవ కార్యక్రమాలు ఆదివారం వైభవంగా కొనసాగాయి. గుండెబల్లూరు స్వయంభు (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి) జాతర మహోత్సవ సందర్భంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లక్ష్మీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్కూరు గురురావ లింగంపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి జాతరలో వారు పాల్గొని ఆంజనేయ స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యేకు గ్రామస్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాగనూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి , మక్తల్ రథోత్సవ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లక్ష్మీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్కూరు గురురావ



లింగంపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి జాతరలో వారు పాల్గొని ఆంజనేయ స్వామికమాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి , మాజీ సర్పంచులు హనుమంత్, డాక్టర్ మణికంఠ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మల్‌రెడ్డి, మారెప్ప, శివ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రజనీకాంత్, నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, రాజప్ప గౌడ్, ఆనంద్ గౌడ్, నాగేందర్, ఆనంద్, హేమ సుందర్, ఆనంద్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు వోలం సత్యనారాయణ, తేరాల శ్రీను తో కలిసి



**గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ శుభాకాంక్షలు**

**కేసముద్రం** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం టౌన్ కి చెందిన పాదర్తి వరలక్ష్మి - వెంకటేశ్వర్లు గుప్తా (రాఘవేంద్ర జిరాక్స్) కూతురు నాగషాలిని సాయిరాం గార్ల వివాహ మహోత్సవానికి గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వోలం సత్యనారాయణ, తేరాల శ్రీను గార్ల కలిసి హాజరై నూతన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వోలం సందీప్, పింగళి సంతోష్, చాగంటి శ్రీను,కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు మృతి.. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ముగ్గురు పిల్లలు

**అహ్మదాబాద్ :** వాంతులతో భార్యాభర్తలిద్దరూ చనిపోగా.. వారి ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆత్మహత్యాయత్నం చేశారా..? ఎవరైనా హత్యాయత్నానికి పాల్పడ్డారా..? అన్న విషయంలో స్పష్టత లేదు.వివరాల్లోకి వెళ్తే.. గుజరాత్‌లోని సంబర్కాంత జిల్లాలోని వడాలి పట్టణానికి చెందిన విను సాగర్(42) ఆయన భార్య కోకిలబెన్(40) తన ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నారు. అయితే శనివారం ఉదయం విను సాగర్, కోకిలబెన్, ముగ్గురు పిల్లలు వాంతులతో బాధపడడాన్ని ఇరుగుపొరుగు వారు గమనించారు. దీంతో అంబులెన్స్‌లో వారిని వడాలిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించారు.వాంతులతో భార్యా భర్తలిద్దరూ చనిపోగా.. వారి ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులం దరూ కలిసి ఆత్మహత్యాయత్నం చేశారా..? ఎవరైనా హత్యాయత్నానికి పాల్పడ్డారా..? అన్న విషయంలో స్పష్టత లేదు.వారి పరిస్థితి



విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హిమ్మత్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు పోలీసులు. చికిత్స పొందుతూ భార్యాభర్తలిద్దరూ చనిపోయారు. ఇక ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టా డుతున్నారు. ముగ్గురు పిల్లల్లో ఒక అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. కూతురు వయసు 19 ఏండ్లు కాగా, కుమారుల వయసు 18, 17 ఉంటు ందని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యాయత్నం చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం.. ఉచితంగా పక్షి గూళ్లు, నీళ్ల తొట్టెలు పంపిణీ

**కాప్రా, ఏప్రిల్ 13 :** పర్యావరణాన్ని కాపాడటంలో మొక్కలతోపాటు పక్షిజాలం చాలా ముఖ్యపాత్రలు పోషిస్తాయని తెలిసిందే. పర్యావ రణంలో భాగమైన వాటిని సంరక్షించేందుకు అందరూ ముందుకు రావాలని అంటున్నారు పర్యావరణవేత్త నంబూరి కృష్ణం రాజు.పర్యా వరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంతో పాటు, పక్షి సంపదను పరిరక్షించే కార్యక్రమాలను చేపట్టేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలని నంబూరి కృష్ణం రాజు సూచించారు. ఇవాళ ఈశ్వరిపురి కాలనీ హై టెన్షన్ రోడ్‌లోని ఆయన నివాసం వద్ద పక్షి గూళ్లు, పక్షుల దాన, నీళ్ల తొట్టెలు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం



అందరూ కృషి చేయాలని కోరారు. ప్రతీ ఆదివారం తన నివాసం వద్ద పక్షి గూళ్లను, నీళ్ల తొట్టెలను, దానాను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడగించాలి.. లబ్ధిదారుల డిమాండ్




**రామవరం, ఏప్రిల్ 13:** రాజీవ్ యువ వికాసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియలో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్ సమస్య ఉండటంతో పాటు వెబ్‌సైట్ సరిగ్గా పనిచేయకపోవడంతో అప్లై చేయడం కుదరడం లేదు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా డిమాండ్ చేశారు.వెబ్ సైట్ మందకొడిగా పనిచేస్తుండటంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకుంటున్న దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యాకూబ్ పాషా అన్నారు. ఆన్‌లైన్ సక్రమంగా పనిచేయని కారణంగా వేల సంఖ్యలో దరఖాస్తుదారులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కావున ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ గడువును పొడిగించాలని కోరారు. పథకం పట్ల దరఖాస్తుదారులకు సరైన అవగాహన లేకపోవడంతో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు రాకపోవడానికి ఒక కారణం అవుతుందని, రాజీవ్ యువ వికాసం పథకం పట్ల అవగాహన కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మండిపడ్డారు. అధికారుల తీరుతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే ఆన్‌లైన్ గడువు పెంచడంతోపాటు, ప్రజలకు ఈ పథకం పట్ల అవగాహన కల్పించేలా అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దొడ్డు రకం వరి ధాన్యంకు రూ. 500 బోనస్ ఇవ్వాలి : బీఆర్ఎస్ నేత జీడిపల్లి రాంరెడ్డి

**తొగుట, ఏప్రిల్ 12:** ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వరి ధాన్యంలో తేడా లేకుండా దొడ్డు వడ్లకు సైతం రూ. 500 బోనస్ ఇవ్వాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, నేడు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్న ధాన్యంకు మాత్రమే బోనస్ ఇవ్వడం అంటే రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు.10 లక్షల మందికి పైగా రుణమాఫీ కాని వారు ఉన్నారని, ప్రభుత్వం మాత్రం రుణమాఫీ పూర్తయిందని చెప్పడం సిగ్గుచేటన్నారు. పంట సాగు చేసే సమయంలో ఇవ్వాల్సిన రైతు భరోసా పంట పూర్తి కావొస్తున్నా వేయడం లేదని, ఇప్పటికే ఒక విడత రైతు బంధు ఎగొట్టారని విమర్శించారు..కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అన్న కాంగ్రెస్ నాయకులు నేడు కరువు కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాణాధారంగా పనిచేస్తున్న విషయం మరిచిపోవద్దన్నారు.అధికారంలోకి వొస్తే పూర్తి చేసేవాళ్లం..కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినా, వాటిలోకి నీళ్లు విడువడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేసీఆర్ హయాంలోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులతోపాటు ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సారి అధికారంలోకి వొస్తే పూర్తి చేసే వారమన్నారు.ఎమ్మెల్యేగా గెలువగానే కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలోని చిన్న కాలువలు పూర్తి చేసి.. చెరువు కుంటలు నింపి సస్యశ్యామలం చేయాలని కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని..ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వరి ధాన్యంలో తేడా లేకుండా దొడ్డు వడ్లకు సైతం రూ. 500 బోనస్ ఇవ్వాలని మండల పేర్కొన్నారు. ఎన్నికల్లో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, నేడు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సన్న ధాన్యంకు మాత్రమే బోనస్ ఇవ్వడం అంటే




రైతులను మోసం చేయడమే అవుతుందన్నారు బీఆర్ఎస్ పార్టీ తొగుట మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి. అదేవిధంగా అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. మంత్రుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.6 గ్యారంటీలు, 420 హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య పేర్కొన్నారు. సన్న బియ్యంలో నూకలే ఎక్కువ ఉంటున్నాయని ఆయన విమర్శించారు. సాగునీటి కాలువలు పూర్తి చేసి పంట పొలాలకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ఆయన ప్రశ్నించారు.దేవుళ్ల మీద ప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయకుండా దేవుళ్లను కూడా మోసం చేశాడని ఆయన విమర్శించారు. కేసీఆర్ చలవతో నేడు పుష్కలంగా వరి ధాన్యం పండుతుందని, రూ. 500 బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణారెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, శ్రీధర్, పాత్కుల బాలేష్, జహంగీర్, కమలాకర్, సుతారి రాంబాబు తదితరులు ఉన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కోడి పందాలు పై దాడి కె. ఎస్ఐ షరీఫ్



**దేవీపట్నం.** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఎస్ రామన్నపాలెం గ్రామ సమీపం లో కోడి పందాలు ఆడుతున్న సమాచార మేరకు దేవీపట్నం ఎస్ఐ కే షరీఫ్ తన సిబ్బందితో కోడి పందాలు స్థావరాలపై దాడి నిర్వహించి ఐదుగురు వ్యక్తులను, మూడు కోడిపుంజులను, రెండు కోళ్ల కత్తులను, రెండు వేల నాలుగువందల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని చెప్పారు.



## లిక్కర్ తో ఒక వ్యక్తి అరెస్ట్

**దేవీపట్నం.** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీప ట్నం మండలం నేలకోట గ్రామం లో బెల్ట్ షాపుపై దేవీపట్నం ఎస్ఐ కె. షరీఫ్ అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తినుంచి పదికో టర్ బాటిల్లు గుర్తించి ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగి ందని ఎస్సై కె. షరీఫ్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కోటఉరట్ల మండలంలో బారి అగ్నిప్రమాదం

- ప్రాణాలను కోల్పోయిన ఎనిమిది మంది
- ఒక్కొక్కరి కుటుంబానికి ప్రభుత్వం 15లక్షల ఎక్సగ్రేసియా ప్రకటన్న
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం







**అనకాపల్లి::** పాయకరావుపేట నియోజకవర్గం కోటఉరట్ల(మం) కైలాస పట్నంలో బాణాసంచా తయారి కేంద్రంలో ఆదివారం భారీ పేలుళ్ళు జరగటంతొ సంఘటనా స్థలంలో ఎనిమిది మంది ప్రాణాలను కొల్పోయారు,ఘటన జరిగిన వెంటనె నియోజకవర్గం ఎమ్మెల్యే, హోం మంత్రి వంగలిపూడి అనిత,ఎంపి సిఎం రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పేలుడుకి కారణాలు తెలుసు కున్నారు,మరణించిన మరియు క్షతగాత్రుల కుటుంబాలతొ మాట్లాడి దైర్యం చెప్పారు, మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిహేను లక్షలు చొప్పున ఎక్సగ్రేసియా ప్రభుత్వం అందజేస్తుందని,క్షతగాత్రులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని దీనికి అయ్యే పూర్తి ఖర్చులను ప్రభుత్వమె భరిస్తుందని తెలిపారు,
జరిగిన ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,అలాగె క్షతగాత్రులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీసారని మంత్రి అనిత తెలిపారు, జరిగిన దురదృష్టకర సంఘటనపై సమగ్ర విచారణ పారదర్శకంగా చేపట్టిన తరువాత వివరాలు మీడియాకు తెలియజేస్తామని న్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ....



**భీమవరం** భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ లోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి మందిర 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు శ్రీవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, కళ్యాణం, రథోత్సవం, వైభవోత్సవం, ఊరేగింపు, ప్రతిరోజూ ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహి స్తామని మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు తెలి పారు. కళ్యాణ బ్రహ్మోత్సవాల కు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు, మంత్రు లు కొండపల్లి శ్రీనివాస్, నిమ్మల రామానాయుడు తదితర ప్రముఖులు హజరవుతు న్నారని తెలిపారు. కార్యక్రమం లో మందిర సభ్యులు పాల్గొ న్నారు.

## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు స్ఫూర్తిగా తీసుకోవాలి



**గోపాలపురం :** వ్యవసాయ రైతులు భూసారం కోసం నవధాన్యాలు వెదజల్లడం వల్ల ఎంతో ఉపయోగముందని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మండలంలోని వదలకుంట గ్రామంలో పకృతి వ్యవసాయ ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ సంబంధించి రాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ సిబ్బంది రాజలక్ష్మి, అరుణ, శేషగిరి, స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కుప్పంలో క్రైస్తవుల మట్టల ఆదివారం సంబరాలు




**కుప్పం :** కుప్పం పట్టణంలోని యేసయ్య మందిరంలో రెవరెండ్. యోనా ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులు ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. మందిరంలో క్రైస్తవులు పాటలు పాడి, దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ ఏసుప్రభును స్మరించుకున్నారు. రెవరెండ్ యోనా...మాట్లాడుతూ యూదులు పవిత్రంగా భావించే ఖర్జూరపు మట్ట, ఈత మట్ట లో చిన్న ఆకారంగా సిలువ చేయబడి వాటిని తీసుకొని ఊరేగింపుగా క్రైస్తవ విశ్వాసులు వెళ్లడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం మట్టల ఆదివారాన్ని పురస్కరించుకొని రెవరెండ్ యోనా ఆధ్వర్యంలో యేసయ్య మందిరం విశ్వాసులు కుప్పం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నపిల్లలతో ఆనంద ఉత్సాహాలతో పండుగ జరుపుకున్నారు.

## రైల్వే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత....



**భీమవరం :** మన ఇంటి మాదిరిగానే మనం ప్రయాణించే ప్రదేశాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైల్వే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ ఎస్ఎం శ్రీనివాస్ అన్నారు. భారత రైల్వే వారోత్సవాలలో భాగంగా రైల్వే శాఖ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో టౌన్ రైల్వే స్టేషన్ లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని, గుడ్డ సంచులను పంపిణీ చేశారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ వరకు అన్ని రైల్వే స్టేషన్లలో రైల్వే విశిష్టత, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని, ముగింపు రోజున రైల్వే అధికారులకు సత్కారాలు, రైల్వే కార్మికులకు నూతన వస్త్రాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చల్లా రాము, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## శతాబ్ది వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు





**గోపాలపురం :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుడ్డిగూడెం నందు పాఠశాల 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కురుకూరి వీరభద్రుడు అధ్యక్షతన వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ గుడికి మొక్కినట్టే బడికి మొక్కలని, పిల్లలకు చదువుని వారసత్వంగా ఇవ్వాలని, నేడు ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్యతో పాటు ఆధునిక విద్యను ప్రతి పిల్లవాడికి అందిస్తున్నామని అన్నారు. పిల్లవాడి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేలా విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ప్రతి పిల్లవాడికి మూడు జతలు ఉచిత యూనిఫామ్స్, ఉచిత పాఠ్య పుస్తపాల్, షూ, టై, బెల్ట్, సమతుల్య పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. మీ పిల్లలకు ఎలాంటి చదువు కావాలో ఎస్ఎంసి కమిటీలు చర్చించుకుని మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. మీరు మీ పిల్లల్ని మీ కుటుంబ సభ్యుల్ని అందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడి చర్ల ప్రసాద్, ఎంపీటీసీ బొర్రా ఆంజనేయులు, ఎక్స్ సర్పంచ్ ఆకుల రాము, ఎస్ఎంసి చైర్మన్ మెంటి సరోజినీ, పాఠశాల దాతలు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షితులని చేసినది

## దిగ్విజయంగా పూర్తయిన తొలివిడత పట్టాల పంపిణీ!

### 5రోజులపాటు పండుగలా మనఇల్లు - మనలోకేష్ కార్యక్రమం

### 3,005 మందికి బట్టలు పెట్టి పట్టాలను అందించిన లోకేష్

**మంగళగిరి...!** మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్ధాలుగా నెలకొన్న మొండి సమస్యకు మన ఇల్లు – మన లోకేష్ పేరుతో మంత్రి నారా లోకేష్ పరిష్కారం చూపారు. మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని ప్రభుత్వ భూముల్లో దశాబ్ధాలుగా నివాసం ఉంటున్న 3,005 మందికి తొలివిడతలో శాశ్వత పట్టాలు పట్టాలు అందజేశారు. మంగళగిరి రూరల్ డాన్ బాస్కో స్కూలు ఆవరణలో 5రోజులపాటు పండుగ వాతావరణంలో నిర్వహించిన పట్టాల పంపిణీ తొలివిడత కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. లబ్ధిదారులందరికీ బట్టలు పెట్టి పట్టాలు అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మొత్తం 5రోజుల కార్యక్రమంలో రత్నాల చెరువు %–% 729, మహానాడు –1లో 473, మహానాడు –2లో 441, యర్రబాలెం %–% 274, కొలనుకొండ %–% 235, పెనుమాక %–% 185మంది, పద్మశాలి బజార్ %–% 137, డ్రైవర్స్ కాలనీ %–% 119, నీరుకొండ %–% 99, సలాం సెంటర్ %–% 92, ఉండవల్లి 82, ఉండవల్లి సెంటర్ %–% 85, సీతానగరం %–% 48, ఇప్పటం %–% 10మందికి కలిపి మొత్తంగా 3,005 మందికి మంత్రి లోకేష్ చేతులమీదుగా పట్టాలు అందజేశారు. ఈనెల 3వతేదీన మంత్రి లోకేష్ ఉండవల్లి రజకుల కాలనీకి చెందిన రాజమండ్రి గోవిందు కుటుంబానికి తొలి పట్టాను వారి ఇంటికి వెళ్లి అందజేశారు. 2వరోజున (4–4–2025)న యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో యర్రబాలెం, నీరుకొండ, రత్నాల చెరువు లబ్ధిదారులకు, 3వరోజు (7–4–2025)న కొలనుకొండ, పద్మశాలి బజార్, పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలకు చెందిన వారికి, 4వరోజున (11–4–2025)న రత్నాల చెరువు, మహానాడు కాలనీకి చెందిన లబ్ధిదారులకు, 5వరోజున (13–4–2025) మహానాడు కాలనీ, డ్రైవర్స్ కాలనీ, సలాం సెంటర్, ఉండవల్లి సెంటర్, సీతానగరం, పద్మశాలి బజార్ కు చెందిన వారికి మంత్రి లోకేష్ శాశ్వత పట్టాలు అందజేశారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే పేదల కోసం మంత్రి లోకేష్ చొరవతో తెచ్చిన జిఓ 30 రాష్ట్రవ్యాప్తంగా పేదప్రజలందరికీ ప్రయోజనం కలిగించబోతోంది. గత శాసనసభ్యులకు భిన్నంగా లోకేష్ ఇచ్చిన మాట బెట్టుకొని మంగళగిరి ప్రజల ప్రశంసలందుకొన్నారు.

## ఆక్వా రైతులు ఆందోళన చెందవద్దు....

### రానున్న రోజుల్లో ఆక్వా రంగం మరింత అభివృద్ధి చెందేలా కృషి

### ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్....






**భీమవరం :** రూ 80 లక్షలతో ఉండి నియోజకవర్గంలో అదునాతనమైన అక్వాల్యాబ్ ఏర్పాటుకు చర్య లు చేపట్టడం అభినందనీ యమని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు అన్నారు. కోట్ల ఫంక్షన్ హాల్లో జరిగిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఆక్వా రైతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జిల్లా కలెక్టర్ నాగరాణి పాల్గొని మాట్లాడారు. ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఆక్వా ల్యాబ్ ను ఆధునీకరణ చేస్తామని, 33% ప్రోటీన్లతో ఉన్న ఉన్న ఫీడును రూ 62 లకే రైతులకు అందజేస్తామని అన్నారు. 15 రోజులకు ఒకసారి కౌంట్ ధర నికరంగా ఉండేటట్లు చర్యలు చేపడతా మన్నారు.ఎమ్మెల్యే అంజి బాబు మాట్లాడుతూ ఆక్వా రం గమంటేనే మన జిల్లా అని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో రానున్న రోజుల్లో ఆక్వా రంగం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని, ఆక్వా రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోటఉరట్ల ప్రమాదం లొ మరణించిన వారి కుటుంబాలకు 15 లక్షల ఎక్సగ్రేసియా



**అనకాపల్లి::** పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండలం కైలాస పట్టణంలో బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం మరియు అత్యంత దురదృష్టకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు,ఈ ఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,మంత్రివర్యులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు,ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించింది అని పల్లా శ్రీనివాస్ తెలిపారు,మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో ఇటువంటి ఘటనల్లో రూ.5 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చేవారు, ఇప్పుడు తక్షణమే సాయంగా 15 లక్షల చొప్పున అందించనున్నామని తెలిపారు,ఘటన జరిగిన వెంటనే హోం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, ఇతర ఉన్నతాధికారులు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారని చెప్పారు,గాయపడిన ఆరుగురు బాధితులను విశాఖ కేజీహెచ్కి తరలించి అత్యుత్తమ వైద్యం అందించేందుకు వైద్య బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు,ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నామని స్పష్టం చేశారు,

## శ్రీ మహావిష్ణువు, లక్ష్మీదేవిలను కలిపి ఆరాధించే హెూమమే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హెూమం

**/కేశంపేట, ఏప్రిల్ 13:** శ్రీ మహావిష్ణువు, లక్ష్మీదేవిలను కలిపి ఆరాధించే అత్యంత భక్తి పరమైన దైవకార్యమే శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి హెూమం అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు, జాతర కార్యక్రమంలో భాగంగా ఆదివారం దేవాలయం ప్రాంగణంలో శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిలా హెూమాన్ని హెూమాన్ని నిర్వహించిన అనంతరం మాట్లాడారు. శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవిల హెూమాన్ని నిర్వహించడం వలన శాంతి, ఐశ్వర్యం, కార్యసిద్ధి, కుటుంబ సుఖం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. లక్ష్మీదేవి కృపతో సంపద, శుభప్రదం, ఆత్మ సంతృప్తి వరిస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్టదైవాన్ని నిత్యం ఆరాధించాలని, హిందువులు హిందూ సనాతన ధర్మం ప్రకారం పూజా కార్యక్రమాలు దేవాలయాలలో స్వామివారి ఉత్సవాలు నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణ నెలకొల్పాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీపీ వై.రవీందర్ యాదవ్ దంపతులు, గ్రామ పెద్దలు సైతం హెూమంలో పాల్గొని శ్రీ మహావిష్ణువు, శ్రీ లక్ష్మీదేవి అమ్మవార్లను ఆరాధించారు.

# కోహ్లీ, సాల్ట్ క్యాచ్‌లు నేలపాలు
# పవర్ ప్లేలో ఆర్సీబీ స్కోర్



రాజస్థాన్ నిర్దేశించిన 174 పరుగుల ఛేదనలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జదీ%) ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్(46), విరాట్ కోహ్లీ(18)లు దూకుడుగా ఆడుతున్నారు. అయితే.. ఇద్దరికీ లైఫ్ లభించింది. సందీప్ శర్మ వేసిన 4వ ఓవర్లో కోహ్లీ గాల్లోకి లేపిన బంతిని పరుగెడుతూ అందుకున్న రియాన్ పరాగ్ .. చివరకు వదిలేశాడు.ఆ కాసేపటికే సందీప్ రిటర్న్ క్యాచ్‌ను జారవిడిచాడు. లైఫ్ లభించడంతో రెచ్చిపోయిన సాల్ట్.. సందీప్ వేసిన 6వ ఓవర్లో సిక్సర్ బాదాడు. ఆ తర్వాత ఫైన్‌లెగ్‌లో బౌండరీ సాధించాడు. దాంతో, ఆర్సీబీ పవర్ ప్లేలో వికెట్ కోల్పోకుండా 65 రన్స్ చేసింది. ఇంకా ఆ జట్టు విజయానికి 84 బంతుల్లో 109 పరుగులు కావాలి.యశస్వీ అర్ధ శతకంతో..జైపూర్ వేదికపై మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ పెద్ద స్కోర్ కొట్టలేకపోయింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (75) మెరుపు హాఫ్ సెంచరీతో చెలరేగినా మిగతా బ్యాటర్లు దంచలేకపోయారు. పవర్ ప్లేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో రాజస్థాన్‌కు అదిరే శుభారంభం దక్కలేదు. అయితే.. యశస్వీ జతగా రియాన్ పరాగ్(30) ధనాధన్ ఆడాడు. ఆఖర్లో ధ్రువ్ జురెల్(35 నాటౌట్) పోరాడడంతో రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేయగలిగింది.

## మైదానంలో అంపైర్‌తో గొడవ.. నిషేధానికి గురైన యువ క్రికెటర్



ఆట ఏదైనా సరే మైదానంలో ప్రత్యర్థితో కవ్వింపులు, అంపైర్లతో వాగ్వాదాలు మామూలే. అయితే.. కొన్నిసార్లు గొడవలు శ్రుతిమించితే మాత్రం వేటు తప్పదు. క్రికెట్‌లో ఇలాంటి సంఘటలను ఇప్పటివరకూ చాలానే జరిగాయి. తాజాగా ఓ యువ క్రికెటర్ అంపైర్‌తో గొడవకు దిగినందుకు భారీ యాల్యం చెల్లించుకున్నాడు. బంగ్లాదేశ్ యువ క్రికెటర్ తౌహిద్ హృదొయ్ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. అసలేం జరిగిందటే..స్వదేశంలో జరుగుతున్న ఢాకా ప్రీమియర్ లీగ్‌లో తౌహిద్ హృదొయ్ 'మొహమ్మదన్ స్పోర్టంగ్ క్లబ్' జట్టుకు సారథిగా వ్యవహరిసు _న్నాడు. ఆదివారం అబహని లిమిటెట్ అంపైర్‌తో గొడవకు దిగినందుకు భారీ యాల్యం జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అంపైర్ తన్వీర్ అహ్మద్ ఒక బ్యాటర్‌ను ఎల్బీగా ఔట్ ఇవ్వలేదు. దాంతో, హృదొయ్ అతడి నిర్ణయాన్ని వ్యతిరేకిం చాడు. స్వ్క్ లెగ్‌లో ఉన్న అంపైర్‌తో ఈ విషయం గురించిమాట్లాడుతూకోపంగావేలెత్తిచూపించాడు.

## మెరిసిన యశస్వీ, జురెల్.. ఆర్సీబీ ముందు తేలికైన లక్ష్యం



సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్ పెద్ద స్కోర్ కొట్టలేకపోయింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (75) మెరుపు హాఫ్ సెంచరీతో చెలరేగినా మిగతా బ్యాటర్లు దంచలేకపోయారు. పవర్ ప్లేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో రాజస్థాన్‌కు అదిరే శుభారంభం దక్కలేదు. అయితే.. యశస్వీ జతగా రియాన్ పరాగ్(30) ధనాధన్ ఆడాడు. ఆఖర్లో ధ్రువ్ జురెల్(35 నాటౌట్) పోరాడడంతో రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేయగలిగింది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ నిదానంగా మొదలైంది. పవర్ ప్లేలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. దాంతో, రాజస్థాన్ ఓపెనర్లు సంజూ శాంసన్(15), యశస్వీ జైస్వాల్(75 47 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లు)లు ధాటిగా ఆడలేకపోయారు. ఓవర్‌కు ఒక బౌండరీ చొప్పున సాధించగా.. 45 రన్స్ మాత్రమే వచ్చాయి. అయితే.. ఆ తర్వాత దూకుడు పెంచాలనుకున్న శాసన్‌ను కృనాల్ పాండ్యా వెనక్కి పంపాడు. అతడి బౌలింగ్‌లో వికెట్ కీపర్ జితేశ్ శర్మకు క్యాచ్ ఇచ్చి సంజూ ఔటవ్వడంతో తొలి వికెట్ 49 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత రియాన్ పరాగ్(0) సహకారంతో యశస్వీ దూకుడుగా ఆడాడు

## డాట్ బాల్స్‌తో పచ్చదనం .. 1,098 మొక్కలు నాటిన కోల్‌కతా ఆటగాళ్లు



సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, మోయిన్ అలీ, హర్షిత్ రానా, వైభవ్ అరారా.. మొక్కలు నాటుతూ నవ్వులు చిందుస్తున్న ఫొటోలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బీసీసీఐ ప్రవేశ పెట్టిన ఓ నిబంధన పచ్చదనం పెంచేందుకు ఎంతగానో దోహదపడుతోంది. ప్రతి డాట్ బాల్‌కు 18 మొక్కలు నాటాలనే నియమాన్ని పెట్టింది. దాంతో, ప్రతి మ్యాచ్‌లో డాట్ బాల్స్‌ను లెక్కించి మరీ.. అందుకు సరిపడా మొకల్ని నాటుతున్నారు క్రికెటర్లు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఆటగాళ్లు ఈ పచ్చదనం పండుగలో భాగమయ్యారు.చెన్నై సూపర్ కింగ్స్‌పై భారీ విక్టరీ అనంతరం కోల్‌కతా ప్లేయర్లు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఆ ఫొటోలను కోల్‌కతా ఫ్రాంచైజీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. దానికి.. 61 డాట్ బాల్స్.. 1,098 మొక్కలు నాటాము అని క్యాప్షన్ జోడించింది కేకేఆర్ యాజమాన్యం. నెట్టింట వైరలవుతున్నాయి.10 ఓవర్లు మెయిడెన్లు ఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ మళ్లీ గాడిలో పడింది. శుక్రవారం చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయంతో టాప్ %-% 5లోకి దూసుకొచ్చింది. చెపాక్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో కోల్‌కతా బౌలర్లు ఏకంగా 61 డాట్ బాల్స్ వేశారు. అంటే.. దాదాపు 10 ఓవర్లు ఒక్క పరుగు కూడా ఇవ్వలేదు. తొలుత సీఎస్కేను 104కే కట్టడి చేసిన కోల్‌కతా స్వల్ప లక్ష్యాన్ని 10.1 ఓవర్లలోనే ఛేదించింది. ఇప్పటివరకూ ఆడినఆరు మ్యాచ్‌ల్లో కోల్‌కతా బౌలర్లు 243 డాట్ బాల్స్ వేయడం విశేషం. అయితే.. గుజరాత్ టైటన్స్ మాత్రం అతి తక్కువగా 197 డాట్ బాల్స్ నమోదు చేసింది.

## పొట్టి క్రికెట్‌లో అరుదైన ఫీట్.. చరిత్ర సృష్టించిన భువీ



పొట్టి క్రికెట్‌లో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ అరుదైన ఫీట్ సాధించాడు. అత్యధిక టీ20 మ్యాచ్‌లు ఆడిన తొలి భారత బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్‌తో కలిపి ఈ వెటరన్ పేసర్ 300 టీ20లు ఆడాడు. తద్వారా టీమిండియా స్టార్ పేసర్లు, ఆల్‌రౌండర్లు అందరినీ దాటేసి ఈ మైలురాయికి చేరాడీ పేస్ గన్.18వ ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతున్న భువీ.. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్ సందర్భంగా ఈ ఘనతకు చేరువయ్యాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానంలో కొనసాగుతుండగా.. పేసర్ జస్ప్రీత్ బుమ్రా 234 మ్యాచులతో మూడో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకూ 204 మ్యాచ్‌లు ఆడిన హర్షల్ పటేల్ నాలుగో స్థానంలో నిలిచాడు. 201 మ్యాచ్‌లు ఆడిన పేసర్ సందీప్ శర్మ ఐదో ప్లేస్ దక్కించుకున్నాడు.దేశం తరఫున 87 టీ20లు స్వింగ్‌తో అదరగొట్టే భువనేశ్వర్ మూడు ఫార్మాట్లలో జాతీయ జట్టుకు ఆడాడు. అయితే.. 2022లో అతడు చివరిసారిగా భారత జెర్సీ ధరించాడు. దేశం తరఫున 87 టీ20లు ఆడిన భువీ.. ఐపీఎల్‌లో కీలక పేసర్‌గా రాణిసు _న్నాడు. 2009లో ఆర్సీబీ ప్లేయర్‌గా ఐపీఎల్ అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు విశేష సేవలందించాడు. పవర్ ప్లేలో వికెట్ పడగొట్టే ఇతడు.. ఇప్పటి వరకూ 300 టీ20ల్లో 315 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ స్పెషలిస్ట్ బౌలర్‌గా పేరొందిన భువనేశ్వర్‌ను 2025 మెగా వేలంలో రూ.10.75 కోట్లకు కొన్నది ఆర్సీబీ. ఈ సారి 6 వికెట్లు తీసిన పేసర్.. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇదివరకే టీ20ల్లో 300 వికెట్లు తీసిన తొలి పేసర్‌గానూ భువనేశ్వర్ రికార్డు సాధించిన విషయం తెలిసిందే.

# ట్రంప్ వెనుకడుగు.. ప్రతీకార సుంకాల నుంచి ఫోన్లకు మినహాయింపు



వాషింగ్టన్, ఏప్రిల్ 12: ప్రతీకార సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వెనుకడుగు వేశారు. ఇప్పటికే సుంకాల అమలు 90 రోజులపాటు వాయిదావేసిన ట్రంప్..తాజాగా పలు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులకు మినహాయింపునిచ్చారు. వీటిలో స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, హార్డ్ డ్రైవ్‌లు, మెమొరీ చిప్‌లు, సెమికండక్టర్లు, సోలార్ సెల్స్, ఫ్లాట్ టీవీ డిస్‌ప్లేలు ఉన్నాయి. ఈ మేరక అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తాజాగా మార్గదర్శకాలను జారీచేసింది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో అంతర్జాతీయ మార్కెట్లో మొబైళ్లు, ల్యాప్‌టాప్ ధరలు పెరిగే అవకాశాలు లేవు. చైనా మినహా మిగిలిన దేశాలపై వేసిన సుంకాలను వేయడంతో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ధరలు భారీగా పెరుగుతాయన్న అంచనా ఇటీవల నెలకొన్నది. దీంతో ఈ ధరలు పెరిగే అవకాశాలు లేవు. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వైట్‌హౌజ్ వర్గాలు వెల్లడించాయి. కానీ ఈ మినహాయింపులు ప్రస్తుత ఎలక్ట్రానిక్స్ సరఫరా అత్యధికంగా ఆసియా దేశాల్లోనే ఉన్నదని, దీనిని అమెరికాకు మార్చడం అంత సులువుకాదని గుర్తించిన ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కానీ, చైనాపై ప్రతీకార సుంకాలను 145 శాతానికి సవరించారు. దీనికి పోటీగా చైనా కూడా 125 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.యాపిల్, సామ్‌సంగ్‌లకు లాభం ఈ నిర్ణయంతో అంతర్జాతీయ సంస్థలైన యాపిల్, సామ్‌సంగ్‌లకు భారీ ఊరట లభించనట్టు అయింది. గత కొన్ని రోజులుగా వీటి ధరలు భారీగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేసిన కొనుగోలుదారులకు శుభవార్తను అందించినట్టు అయింది. సమీప భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ధరలు భారీగా పెరుగుతాయన్న ఆందోళనలు వ్యక్తం కావడంతో అమెరికా మార్కెట్లో ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేయడానికి జనాలు ఎగబడ్డారు.అంతర్జాతీయ వాణిజ్యానికి టారిఫ్‌ల సెగ: ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దేశాల వాణిజ్యానికి టారిఫ్‌ల సెగ గట్టిగానే తగలబోతున్నది. అమెరికా, చైనా, ఇండియా, కెనడా, బ్రెజిల్ వంటి దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధమేఘాలతో అంతర్జాతీయ వాణిజ్యం మూడు శాతం మేర పడిపోయే ప్రమాదం ఉన్నదని ఐక్యరాజ్యసమితి ఆర్థికవేత్త హెచ్చరించారు. ట్రంప్ తీసుకుంటున్న కీలక నిర్ణయాలతో దీర్ఘకాలికంగా గ్లోబల్ ట్రేడ్ మూడు శాతం మేర పడిపోనున్నదని, అలాగే వాణిజ్య విధానాలు, ఆర్థిక ఏకీకరణలో గణనీయమైన దీర్ఘకాలిక మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఉదాహరణకు మెక్సికో ఎగుమతులపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనుండగా%ా% అమెరికా, చైనా, యూరప్, లాటిన్ అమెరికా దేశాల ఎగుమతులపై మధ్యస్థాయిలో ప్రభావం పడనున్నదని పేర్కొన్నారు. మరోవైపు, ప్రపంచంలో రెండో అతిపెద్ద దుస్తుల ఎగుమతి దేశమైన బంగ్లాదేశ్‌పై 37 శాతం ప్రతీకూర సుంకాలు విధించడంతో 2029 నాటికి ఏటా 3.3 బిలియన్ డాలర్ల మేర ఆదాయం కోల్పోయే అవకాశాలున్నాయి.

# వైకల్యానికి కిక్ ఇచ్చాడు



ఆట అంటే ఆయనకు ఇష్టం. బతుకంతా ఆటే అంటాడు. ఆ బతుకులో సూపర్ కిక్ ఉండాలనే తైక్వాండో క్రీడను ఎంచుకున్నాడు. వరల్డ్ చాంపియన్ లక్ష్యంగా ముందుకుసాగాడు ఎల్లావుల గౌతమ్ యాదవ్. అనుకోని అడ్డంకులు వచ్చిపడ్డాయి. ఊహించని ప్రమాదం ఆ ఆటగాడి జీవితాన్ని అతలాకుతలం చేసింది. అయినా, పట్టు వీడలేదు. ప్రాణాలకు తెగించి, వైకల్యాన్ని ఎదిరించి వరల్డ్ పారా తైక్వాండో చాంపియన్‌గా ఎదిగాడు. తెలంగాణ నుంచి ఈ ఘనతసాధించిన తొలి వ్యక్తిగా నిలిచిన గౌతమ్ ప్రస్థానం ఇది.హనుమ కొండ జిల్లా పైడిపెల్లి గ్రామానికి చెందిన ఎల్లావుల లలిత, కుమార్ యాదవ్‌లకు కవల పిల్లలు గౌతమ్, గణేశ్. ఇద్దరికీ చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం. 12 ఏండ్ల వయసులో గౌతమ్ తైక్వాండో కెరీర్‌ను ప్రారంభించాడు. 2006 నుంచి 2010 వరకు వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) తరపున పాల్గొన్నాడు. వరంగల్‌లో 2007లో జిల్లా స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు. 2008 రాష్ట్రస్థాయి పోటీల్లో కాంస్య పతకం గెలుచుకున్నాడు.2008లో సౌత్ జోన్ నేషనల్స్‌లో మిడిల్ వెయిట్‌లో సిల్వర్ మెడల్, హెవీవెయిట్‌లో గోల్డ్ మెడల్, 2009 అక్టోబర్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్%ా% ఇలా గౌతమ్ బరిలో ఉంటే పతకం పక్కా అనిపించుకున్నాడు. కోచ్ విఠల్‌రెడ్డి అకాడమీలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో ఎన్నోసార్లు సత్తా చాటాడు. రెండు తెలుగు రాష్ట్రాలకు కోచ్‌గానూ ప్రాతినిధ్యం వహించాడు. రాష్ట్ర, జాతీయస్థాయి చాంపియన్‌షిప్‌లు, జేఎన్‌టీయూ నుంచి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ చాంపియన్‌షిప్ పోటీకి టోర్నమెంట్ కోచ్‌గా వ్యవహరించాడు. హైదరాబాద్ నుంచి 2016- 2018 వరకు, 2018 నుంచి 2020 వరకు కాకతీయ యూనివర్సిటీ నుంచి ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ చాంపియన్‌షిప్‌లో కోచ్‌గా బాధ్యతలుఊహించని ప్రమాదం మూడు విజయాలు, ఆరు వెన్నెముక దెబ్బతిన్నది. 21 రోజులపాటు వెంటిలేటర్‌పై కోమాలో ఉన్నాడు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచి వైద్యసాయం అందేలా చూశారు.స్పృహలోకి వచ్చిన మూడు నెలల తర్వాత గౌతమ్ మాట్లాడగలిగాడు. ఈ పోటీలో గౌతమ్ అనితర ప్రతిభను ప్రదర్శించి, స్వర్ణ పతకం సాధించి ప్రపంచ చాంపియన్‌గా నిలిచాడు. భారత కీర్తిపతాకను రెపరెపలాడించాడు. తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపజేసిన గౌతమ్‌కు మనమూ సాహెూ చెబుదాం!పారా ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ లక్ష్యం "శిక్షణ కోసం ప్రతి నెల లక్షల్లో ఖర్చవుతున్నది. పారా స్పోర్ట్స్‌ను చిన్నచూపు చూడొద్దు. రెగ్యులర్ స్పోర్ట్స్‌గా చూడాలి. పేదల రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. మా అమ్మానాన్నలు, అన్నయ్య గణేశ్ ప్రోత్సాహంతో రికవరీ అయ్యాను. ప్రభుత్వం వెంటనే స్పోర్ట్స్ పాలసీ తీసుకురావాలి. 2028లో జరిగే 'లాస్ ఏంజిల్స్ పారా ఒలింపిక్స్'లో గోల్డ్ మెడల్ సాధించడమే నా లక్ష్యం. ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహిస్తే క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించగలుగుతారు. మనదేశ కీర్తిని ప్రపంచానికి చాటగలుగుతారు."

## రికార్డు స్థాయికి చేరిన పసిడి ధర.. నయా ట్రెండ్ మొదలైందిగా..! ఇంతకీ అదేంటో తెలుసా?



అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగారం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు.దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుంటున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు.బాంబే బులియన్ అసోసియేషన్ జాతీయ ప్రతినిధి కుమార్ జైన్ మాట్లాడుతూ.. ఈ క్రమంలో బంగారం ధరలు పతనమయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96,600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగాయి. బాంబే బులియన్ అసోసియేషన్ సభ్యుడు, ఆభరణాల వ్యాపారి సంజయ్ కొఠారి మాట్లాడుతూ బంగారం ధర రికార్డు స్థాయిలో ఉందన్నారు.దాంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని చెప్పారు. ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా - చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీవల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విష్ణు గొడవ తర్వాత మనోజ్‌ని చూడగానే
# కన్నీళ్లు పెట్టుకున్న మంచు లక్ష్మీ



కొన్నాళ్లుగా మంచు ఫ్యామిలీలో గొడవలు రెండు తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశం కావడం మనం చూస్తూనే ఉన్నాం.మనోజ్, మోహన్ బాబును పరస్పర దాడులు.. మనోజ్ ఇంట్లో దొంగతనం, మోహన్ బాబు ఇంటి ముందు మనోజ్ ధర్నా.. మంచు విష్ణుపై మనోజ్ సంచలన ఆరోపణలు ఇలా ఎన్నో అంతుచిక్కని ప్రశ్నలు టాలీవుడ్‌లో దుమారం రేపుతున్నాయి. తన భార్య మౌనిక వచ్చినప్పటి నుండే వారు ఇలా చేస్తున్నారంటూ మనోజ్ ఇటీవల చెప్పుకొచ్చారు. గతంలో కూడా ఇవి ఉన్నాయి కాని , ఈ మధ్యే ఎక్కువ అయ్యాయని పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా ఈ గొడవలు జరుగుతున్నా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మంచు లక్ష్మీ స్పందించింది లేదు.ఈ నేపథ్యంలో ఓ ఫంక్షన్‌లో తమ్ముడు మంచు మనోజ్ ను చూడగానే మంచు లక్ష్మి భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకుంది. శనివారం రాత్రి హైదరాబాద్ లో నిర్వహించిన సెలబ్రిటీ ఫ్యాషన్ షోలో మంచు మనోజ్ తన సతీమణితో కలిసి వెళ్లి తన అక్క మంచు లక్ష్మీని సర్ ప్రైజ్ చేశారు. తన సోదరి లక్ష్మీ స్టేజ్ పై ఉండగానే చెప్పకుండా వెళ్లి ఆమె వెనుక వచ్చి నిలబడ్డాడు మంచు మనోజ్. సడెన్ గా మనోజ్ ను చూసిన మంచు లక్ష్మీ..ఆయనను పట్టుకుని కన్నీటి పర్యంతం అయింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. అక్క, తమ్ముళ్ల అనుబంధం ఉండగానే చెప్పకుండా వెళ్లి ఆమె వెనుక వచ్చి చూసి నెటిజన్స్ కూడా ఎమోషనల్ అవుతున్నారు. ఆ మధ్య మంచు లక్ష్మీ ముంబై నుండి వచ్చి గొడవ చల్లబరిచే ప్రయత్నం చేసిందని, ఆమె మాట ఎవరు వినలేదని టాక్ నడిచింది.మంచు మోహన్ బాబు, మంచు విష్ణు ఒకవైపు- మంచు మనోజ్ మరోవైపు.. ఈ గొడవలు చిన్నపాటి యాక్షన్ సినిమాని తలపించాయి. ఇప్పటికీ వీరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉంది. చూస్తుంటే ఈ గొడవలు ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. ఆ మధ్య వీరు ఒకరినొకరు తిట్టుకుని.. పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చుకొని హంగామా చేశారు. తర్వాత కొన్నాళ్లపాటు సైలెంట్‌గా ఉన్నారు. కూతురి పుట్టినరోజు వేడుకల కోసం రాజస్థాన్ వెళ్లగా, ఆ సమయంలో మంచు విష్ణు తన కార్లను దొంగిలించాడంటూ తన తండ్రి మోహన్ బాబు ఇంటి ముందు ఆందోళనకు దిగాడు మనోజ్.. మంచు విష్ణునే ఈ చోరీకి పాల్పడ్డాడని మనోజ్ ఆరోపణలు చేయడం, ఈ రచ్చ కొనసాగడం జరుగుతూనే ఉంది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న
# హీరోయిన్ మీనాక్షి చౌదరి



టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి తిరుమల శ్రీవారిని దర్శించారు. వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో వేంకటేశ్వరస్వామి వారిని దర్శించు కొని మొక్కులు చెల్లించుకు న్నారు. కుటుంబీకులతో వచ్చిన నటికి దేవస్థానం అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వ చనం చేసి.. శేషవస్త్రంతో సత్కరించి .. తీర్థ ప్రసాదాలు అందజేశారు. పలువురు భక్తులు మీనాక్షితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు. మీనాక్షి సినిమాల విషయానికి వస్తే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా లో నటిం చింది. అనిల్ రావిపుడి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీలో హీరోగా విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కీలక పాత్రలు పోషించారు. సినిమా బాక్సాఫీస్ వద్ద భారీగా కలెక్షన్ రాబట్టింది. ప్రస్తుతం నవిన్ పొలిశెట్టి హీరోగా తెరకెక్కుతున్న అనగనగా ఒక రాజు మూవీ లోనూ హీరోయిన్‌గా నటిస్తున్నది.

# హైదరాబాద్‌కి వచ్చాక తొలిసారి కొడుకు
# ఆరోగ్యంపై స్పందించిన పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో జరిగిన స్కూల్ ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మార్క్ శంకర్ చేతులు, కాళ్ళకు స్వల్ప గాయాలు అయ్యాయి. అంతేకాకుండా.. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్కువ మొత్తంలో పొగ పీల్చడం వల్ల కొంత అనారోగ్యంకి గురయ్యాడు. గత నాలుగు రోజులుగా సింగపూర్‌లో చికిత్స పొందిన మార్క్ శంకర్ కోలుకున్నట్టు తెలుస్తుంది. అందుకే చిన్న కుమారుడు మార్క్ శంకర్‌తో కలిసి సింగపూర్ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు పవన్ దంపతులు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి.కొడుకు ఆరోగ్యం కుదుటపడిన నేపథ్యంలో క తనయుడితో కలిసి పవన్ కల్యాణ్ స్వదేశానికి చేరుకోగా, నేడు భార్య అన్నా లెజ్నొవాతో తిరుమలకు వెళ్లి శ్రీవారిని దర్శించుకోనున్నారు. అగ్నిప్రమాదం నుంచి తన కుమారుడు క్షేమంగా బయటపడిన నేపథ్యంలో శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తుంది. .



సోమవారం తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకొని ఆ తర్వాత స్వామి వారి సేవలో పాల్గొంటారు పవన్ కళ్యాణ్ దంపతులు.

ఇక తన కుమారుడు క్షేమంగా బయటపడాలని ప్రార్థించిన ప్రతి ఒక్కరికి పవన్ కళ్యాణ్ పేరుపేరున ధన్యవాదలు తెలియజేశారు.మార్క్ శంకర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని.. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నట్టు ఎక్స్‌లో తెలియజేశారు. క్లిష్ట సమయంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాదంలో నా కుమారుడు మార్క్ శంకర్ గాయపడడం దురదృష్టకరం. ఈ కష్ట సమయంలో నా కొడుకు కోసం ఎంతో మంది ప్రార్థనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జనసైనికులు, అభిమానులు, నా సన్నిహితులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి కూడా పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ హృదయ పూర్వక సందేశాలు మాకు నిజంగా కొండంత బలాన్నిచ్చాయి అని పవన్ తన ట్వీట్‌లో పేర్కొన్నాడు. ఇక మార్క్ శంకర్ గొంతు, శ్వాసనాళాలు, ఊపిరితిత్తులోకి పొగ వెళ్లడంతో బ్రాంకోస్కోపీ చేశారు వైద్యులు.

# నాని అభిమానులు గెట్ రెడీ.. హిట్ 3
# ట్రైలర్ లాంచ్ వెన్యూ, టైం ఫిక్స్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హిట్ ప్రాంఛైజీ హిట్ 3 . శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ ప్రాంఛైజీలో వస్తోంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ లాంఛ్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ట్రైలర్‌ను వైజాగ్‌లో లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు.రేపు (ఏప్రిల్ 14న) సంగం థియేటర్‌లో ఉదయం 10: 30 గంటలకు ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారు. ఈవెంట్‌కు హాజరు కాలేని వారి కోసం ట్రైలర్‌ను 11:07 గంటలకు ఆన్‌లైన్‌లో కూడా విడుదల చేయనున్నారు. ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. ట్రైలర్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ ఇప్పటికే నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి సందడి చేయనుంది. నాని హోం బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఎస్ఎస్ఎంబీ 29 కోసం నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్
# బాహుబలి కాంబో రిపీట్ చేస్తున్న జక్కన్న..!

గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద భారతీయ సినిమా ఖ్యాతిని పెంచిన దర్శకదిగ్గజాల్లో టాప్‌లో ఉంటాడు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఈ దర్శకుడి కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే చాలు గ్లోబల్ రికార్డ్స్ బద్దలు గురించే ఇండస్ట్రీతోపాటు నెట్టింట అంతా చర్చ నడుస్తుంది. కాగా ఇప్పుడు జక్కన్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29పైనే తన ఫోకస్ అంతా పెట్టాడని మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు.మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయమొకటి నెట్టింట వైరల్ అవుతోంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్‌ను టీంలోకి తీసుకువస్తున్నాడట జక్కన్న. ఇంతకీ



ఆ డైరెక్టరెవరనే తాజా టాక్ ప్రకారం ఎస్ఎస్ఎంబీ 29కి దేవా కట్టా డైలాగ్ రైటర్‌గా పనిచేయబోతున్నాడట. దేవాకట్టా ఇప్పటికే జక్కన్న డైరెక్ట్ చేసిన బాహుబలి నటిస్తోంది. కాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర చిత్రానికి పలు సంభాషణలు అందించాడు. ఆ తర్వాత ఆర్ఆర్ఆర్ కోసం సాయి మాధవ్ బుర్రాను తీసుకున్న జక్కన్న.. ఈ సారి మహేశ్ బాబు సినిమా కోసం మళ్లీ దేవాకట్టాను రిపీట్ చేస్తూ సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తున్నాడు.దేవాకట్టా సినిమాలంటే డైలాగ్స్‌కు ఎంత ప్రాధాన్యం ఉంటుందో తెలిసిందే. మరి ఇదే నిజమైతే మహేశ్ బాబు-జక్కన్న ప్రాజెక్ట్ కోసం ఎలాంటి డైలాగ్స్ అందించబో తున్నాడనేది ఆసక్తికరంగా మారింది. మరి దీనిపై జక్కన్న టీం నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

# చాలామంది హేళన చేశారు



'కేజీఎఫ్' జంట సినిమాలతో క్రేజీ బ్యూటీగా పేరు తెచ్చుకున్న హీరోయిన్ శ్రీనిధి శెట్టి. మొదటి సినిమాతోనే పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులను సంపాదించుకుంది. దక్షిణాదిన వరుస అవకాశాలను అందుకుంటున్నది. చియాన్ విక్రమ్ సరసన 'కోబ్రా'తో కోలీవుడ్‌ను పలకరించిన ఈ భామ నేచురల్ స్టార్ నాని 'హిట్-3'తో టాలీవుడ్‌లో డైరెక్ట్ ఎంట్రీ ఇవ్వనుంది. అందం, అభినయంతో అలరిస్తున్న ఈ కన్నడ భామ పంచుకున్న కబుర్లు ఇవి.మోడలింగ్‌లోకి వచ్చాక 2015లో మిస్ కర్ణాటక, 2016లో మిస్ సుప్రానేషనల్, యమహా ఫసీనో మిస్ దివా టైటిళ్లను గెలుచుకున్నా. ఆ సమయంలో నా ఫొటోలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి. అవి చూసే ప్రశాంత్ నీల్ ఫోన్ చేసి ఆడిషన్స్‌కి పిలిచారు.నా బాల్యం మంగళూరులో గడిచింది. మా అమ్మానాన్నలు కుశాల, రమేశ్ శెట్టి. నాకు ఇద్దరు అక్కలు అమృత, ప్రియాంక. మా అమ్మ నాకు గొప్ప ఇన్‌స్పిరేషన్. ఏదైనా అనుకుంటే పట్టుదలతో సాధించాలని చెబుతుండేది. చదువును అస్సలు నిర్లక్ష్యం చేయొద్దని చెప్పేది. నాకు హీరోయిన్ అవ్వాలని ఉందని అంటే.. 'అవ్వు.. చూద్దాం' అనేది. అనుకున్నట్టుగానే నేను సినిమాల్లోకి వచ్చా! కానీ, నా సక్సెస్ చూడటానికి అమ్మ ఇప్పుడు లేదు.ఎంత చదువుకున్నా, మంచి ఉద్యోగంలో చేరినా, అమ్మ కోరిక తీర్చానన్న సంతోషం ఉన్నా.. ఏదో అసంతృప్తి ఉండేది. సినిమాల్లో నటించాలన్న నా అభిలాష కోరికగానే మిగిలిపోతుందా అనిపించింది. ఆ సమయంలో నా కుటుంబం నాకు సపోర్ట్‌గా నిలిచింది. వారి సహకారంతోనే సినిమాల్లో ప్రయత్నించా. 'కేజీఎఫ్'లో నటించేటప్పుడు ఎప్పుడూ ఇబ్బం దిపడలేదు. కానీ, విక్రమ్ పక్కన 'కోబ్రా' చేస్తున్నప్పుడు డైలాగులు చెప్పడం కష్టంగా అనిపించేది. టేకుల మీద టేకులు తీసుకునేదాన్ని. విక్రమ్ సర్ కూల్‌గానే ఉన్నా%ా% నాకు భయమేసేది. 'ఇండస్ట్రీకి పనికిరాను, ఉద్యోగమే బెటర్' అనుకుని వెనక్కి వెళ్లిపోవాలనుకున్నా. నాన్న ఇచ్చిన ధైర్యంతో కష్టపడి డైలాగులు ప్రాక్టీస్ చేసి సినిమా పూర్తిచేశా.మొదట్లో నేను చాలా ఫాస్ట్‌గా మాట్లాడేదాన్ని. దాంతో చాలామంది నా ఉచ్చారణ బాగాలేదని హేళన చేశారు. ఆ సమయంలో మా అమ్మను గుర్తు చేసుకొని ధైర్యం తెచ్చుకునేదాన్ని. తర్వాత చాలా బాగా చేశావన్న పొగడ్తలూ అందుకున్నాను. నేనైతే విమర్శలను, పొగడ్తలను ఒకేలా తీసుకోవడం అలవర్చుకున్నా!అనారోగ్యంతో మా అమ్మ కన్నుమూసింది. అప్పటికి నాకు పద్నాలుగేండ్లు. నా జీవితంలో అత్యంత కష్టకాలం అది. నాన్న మద్దతుతోనే ఆ బాధలోంచి బయటికొచ్చా. అమ్మలేని లోటు లేకుండా చూసుకున్నారు. అమ్మ చెప్పిందని చాలా కష్టపడి చదువుకున్నా. ట్రిపుల్‌ఈ ఎంట్రెన్స్‌లో మంచి ర్యాంక్ సాధించా. బెంగళూరు జైన్ యూనివర్సిటీలో సీటు తెచ్చుకున్నా. బీటెక్‌లో టాపర్‌గా నిలిచా. క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం కూడా వచ్చింది. ముంబయిలో జాబ్ జాయినయ్యా.

# నెట్టింట కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఫీవర్

టాప్ 1 ప్లేస్‌లో ట్రెండింగ్టాలీవుడ్ యాక్టర్ నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. మాస్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రాన్ని ప్రదీప్ చిలుకూరి డైరెక్ట్ చేస్తుండగా.. నూతన దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన అర్జున్ %ూ/ూ% వైజయంతి సినిమా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. శనివారం చిత్ర ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక సన్నివేశాలు సినిమాకు లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక పాత్రలో నటిస్తోంది. కాగా ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేయగా మంచి స్పందన రాబట్టుకుంటోంది.ట్రైలర్ నెట్టింట నంబర్ 1 స్థానంలో ట్రెండింగ్ అవుతోంది. తాజా అప్‌డేట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచేస్తోంది. కర్తవ్యం సినిమాలో వైజయంతిగా సిల్వర్ స్క్రీన్‌ను షేక్ చేసిన విజయశాంతి మరోసారి శ్రీనివాస్ ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన యాక్షన్ రొమాంటిక్ చిత్రం 21. ఈ చిత్రంలో కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రలో నటించారు.



అశోక క్రియేషన్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో మెరువబోతున్నట్టు విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. తల్లీకొడుకులుగా కళ్యాణ్ రామ్, విజయశాంతి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక పాత్రలో నటిస్తోంది. కాగా ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేయగా మంచి స్పందన రాబట్టుకుంటోంది. స్పెషల్ అట్రాక్షన్‌గా నిలువబోతున్నాయని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.ఈ మూవీలో బాలీవుడ్ యాక్టర్ సోహైల్ ఖాన్ విలన్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి సంయుక్తంగా ఈ మూవీని తెరకెక్కిస్తోంది.

# నేను దెయ్యాన్ని కాదు భయపడకండి.

పానిండియా స్థాయిలో సూపర్‌స్టార్‌డమ్‌ని ఎంజాయ్ చేస్తున్నది కన్నడ భామ రష్మిక మందన్నా. ప్రస్తుతం ఆమె చేతిలో అరడజనుకు పైగా సినిమాలున్నాయి. ఆచితూచి సినిమాలను చేసేస్తున్నది రష్మిక. ఆమె సినిమాల జాబితాను ఒకటుంది. ఆ సినిమానే 'థామా'. రష్మిక నటిస్తున్న తొలి హారర్ కామెడీ సినిమా ఇది. ఆదిత్య సర్పోత్దార్ దర్శకుడు. ఆసక్తికరమైన కథనాలు వినిపిస్తున్నాయి.కరోనా లాక్‌డౌన్‌తో 'కేజీఎఫ్-1' విడుదల ఆలస్యం అయింది. కొన్నాళ్లకు రెండో పార్ట్ షూటింగ్ మొదలైంది.



ఈ రెండు సినిమాలు పూర్తవ్వడానికి దాదాపు ఏడేండ్లు పట్టింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861